1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

గురువారం నవంబర్ 28, 2024

హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ద్వారా

పేద కుటుంబాలకు చేయూత



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఏనుగల్ గ్రామంలో ఇటీవల మరణించిన నాగెల్లి యాకయ్య కుటుంబాన్ని పరామర్శించి హెల్పింగ్ హాండ్స్ గ్రూపు ద్వారా వచ్చిన రూ.15,500లను బుధవారం మృతిని కుమారుడికి స్థానికుల ఆధ్వర్యంలో అందజేశారు. వాట్సాప్‌లోని హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ ద్వారా చేదోడు వాదోడుగా పేద కుటుంబాలకు చేయూత నివ్వడమే ధ్యేయంగా పెట్టుకున్నమని గ్రూప్ అడ్మిన్ గూడ నరేందర్‌వర్మ తెలిపారు. హెల్పింగ్ హాండ్స్ గ్రూప్‌కు స్పందించి చేయూతను అందిస్తున్న గ్రూప్ సభ్యులకు హెల్పింగ్ హాండ్స్ టీమ్ ద్వారా ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్



నవతెలంగాణ-పర్వతగిరి

పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వమన్నారు. పర్వతగిరి మండల ప్రాంతంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. అనంతరం అన్నారం షరీఫ్ పెద్దతండా గ్రామానికి చెందిన భూక్యా భారతికి 44వేల రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గంగాధర్ రావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్,సీనియర్ నాయకులు కత్తుల ఐలయ్య,ధూప తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు తిరుపతి నాయక్, మోత్య తండా బూత్ కన్వీనర్ విజేందర్, నాయకులు దేవదాసు, బానోతు నవీన్,ధరావోతు రాజు నాయక్‌పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలో ఎలుకుర్తి గ్రామానికి చెందిన భీమగాని సంతోష్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సంతోష్ కుటుంబ సభ్యులకు రూ.50వేలు అందజేశారు. సంతోష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వంచనగిరిలో వైభవంగా పోచమ్మ బోనాలు



నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని వంచనగిరి గ్రామంలో పోచమ్మ బోనాల పండగ అంగరంగ వైభవంగా, డప్పు వాయిద్యాలతో పోతురాజు వేషాధారణతో నిర్వ హించారు. ఈ కార్యక్రమం మంత్రి కొండా సురేఖ-కొండా మురళీధర్‌రావు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి గ్రామస్తులు బోనాలు సమర్పించారు. పోచమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని గ్రామంలో గ్రామ ప్రజలందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు రడం భరత్, అల్లం మర్రెడ్డి, కందికొండ రాజు మాదాసి రాంబాబు, శ్రవణ్, కార్తీక్ రణధీర్, శివ, విటల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రాజేందర్



నవతెలంగాణ-గీసుగొండ

ఈ నెల 30న హైదరాబాద్లో జరిగే డిపిఎఫ్ నాల్గో మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి చెంచు రాజేందర్ పిలుపునిచ్చారు. మండలంలోని మనుగొండలో మాజీ సర్పంచ్ నిమిండ్ల రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన డిబీఫ్ సమావేశంలో రాజేందర్ మాట్లాడారు. దళిత పీడిత తాడిత, అనగారిన , మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం అనునిత్యం పోరాటాలు చేస్తుందని అన్నారు. మహనీయుల కలలు వెన్న సమసమాజం ఏర్పాటు కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరారు. డిబిఎఫ్ తెలంగాణ రాష్ట్ర మహాసభలకు మండల నుండి అధిక సంఖ్యలో మేధావులు విద్యార్థులు,కార్మికులు ,ఉపాధి హామీ కూలీలు పాల్గొనీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్,సాంబయ్య, గిన్నారపు ప్రసంగి, పసుల సతీష్, మేకల సాంబయ్య, గిన్నారపు శ్రీకాంత్, మాదాసి నవీన్ పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలో గౌతమ్‌కు గోల్డ్ మెడల్



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ మండలం పైడిపల్లి గ్రామానికి చెందిన ఎల్లావుల గౌతమ్ తైక్వాండో పోటీలో గోల్డ్ మెడల్ సాధించారు. బహరాయిన్ (దుబాయ్) దేశంలో జరిగిన వరల్డ్ పారా ఛాంపియన్ షిప్ పోటీలకు భారతదేశం నుండి పాల్గొన్న గౌతం మొదటి స్థానం సాధించి బంగారు పతకాన్ని సాధించడంతో నగర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ మాట్లాడుతూ గౌతమ్ విజయం మన జిల్లా, రాష్ట్రానికే కాకుండా దేశానికి ఎంతో పేరు తీసుకువచ్చారని కొనియాడారు. కాగా గౌతం బిఆర్ఎస్ పార్టీకి చెందిన రైతు సమన్వయ సమితి వరంగల్ జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఎల్లావుల లలిత - కుమార్ యాదవ్ దంపతుల చిన్న కుమారుడు.

టెస్కాబ్ చైర్మన్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ-పర్వతగిరి

టెస్కాబ్ చైర్మన్,ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు జన్మదినం సందర్భంగా ఐనవోలులోని ఆయన నివాసానికి బుధ వారం కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్, నాయకులతో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తిరుపతి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్ నాయక్, బానోతు నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు సందర్శించిన ఏవో



నవతెలంగాణ-వర్ధన్నపేట

మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో కొనుగోలు సెంటర్లు ఏవో విజయ్ కుమార్ బుధవారం సందర్శించారు. వచ్చిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేయాలని కొనుగోలు సెంటర్లో నిర్వాహకులకు ఏవో సూచించారు ఈ సందర్భంగా దమ్మన్నపేట గ్రామానికి చెందిన పిన్నింటి నిర్మల భర్త సోమిరెడ్డి (ఖరీఫ్) 2024-25 సీజన్‌లో కేఎస్ ఎం 1638 సన్న రకం వరిని 2 ఎకరాల 10 గుంటల విస్తీర్ణంలో సాగు చేశారు. మొత్తం 51.20 క్వింటాల సన్నధాన్యం వరి దిగుబడి వచ్చినట్లు ఆమె తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సన్న రకం ధాన్యానికి 500 బోనస్ ప్రకటించిన నేపథ్యంలో క్వింటాలకు కనిష్ట మద్దతు ధర ఎంఎస్ పి రూ.2320 చొప్పున, అమ్మిన ధాన్యం మొత్తానికి రూ. 1,18,784 లభించగా కొనుగోలు చేసిన 48 గంటలలోనే బ్యాంకు ఖాతాలో జమ అయినట్లు తెలిపారు. అదనంగా క్వింటా పైన రూ.500 బోనస్‌ను నాలుగు రోజుల్లో తన ఖాతాలో జమ చేయడం జరిగిందని, బోనస్ రూపంలో లభించిన మొత్తం రూ.25,600. తనకు బోనస్ రావడం సంతోషంగా ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

అథ్లెటిక్స్‌లో ఆర్‌డిఎఫ్ రోళ్లకల్ విద్యార్థుల విజయం



నవతెలంగాణ-పర్వతగిరి

ఈ నెల 25న వరంగల్ జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో మండలంలోని ఆర్‌డిఫ్ రోళ్లకల్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం ఏకంగా 5మెడల్స్‌తో పాటు, 4 విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రిన్సిపాల్ భాషబోయిన రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1న మంచిర్యాలలో జరగనున్న 10 తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో యం.యశ్వంత్, ఏ.అభినయ్, ఇ.భార్గవి పాల్గొంటారని తెలిపారు. అనంతరం రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల అసిస్టెంట్ హెచ్ఎం ఈ.రమేష్, ప్రైమరీ ఇంచార్జ్ జె.బాలరాజ్, పి.ఈ.టీలు, బి సురేష్, పి.సునీల్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిరోధానికి కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమష్టి కృషి చేసి యువత, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. బుధ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు యువత బానిస కాకుండా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా కళాశాలలు, పాఠ శాల విద్యార్థి దశ నుంచి యువత మత్తుకు బానిసగా మారుతున్నదని, మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో బాధ్యతగా పని చేయాలన్నారు. వాటిని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. ఏర్పాటు చేసిన 240 ప్రహరీ క్లబ్ ల ద్వారా విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృతస్థాయిలో చర్యలు తీసుకో వాలన్నారు.డీసీపీ రవీందర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి పోలీస్‌శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని, గంజాయి సాగు, వినియోగం, రవాణాకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని వ్యవసాయ, అటవీ తదితర శాఖల అధికారులను కోరారు. గంజాయి సాగు చేయొద్దని ఏఈవోలతో రైతులకు అవగా హన కల్పించాలని, సాగుచేసే వారిపై కేసులు నమోదు చేసి వారి ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ఎక్సైజ్ తదితర శాఖలకు పోలీసుశాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, డీఎస్పీ సైదులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్, జిల్లా వైద్యా ఆరోగ్యాధికారి సాంబశివరావు, ఎఫ్ఆర్ ఓ సందీప్, జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్, అసిస్టెంట్ ఎక్సైజ్ అధికారి మురళీధరన్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు షురూ

రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ కార్యక్ర మాలు ఈ నెల 28, డిసెంబర్ 2తేదీల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ సత్యశారదా తెలిపారు.వరంగల్ నగరంలోని కాకతీయ మెడికల్ కళాశాలలోని ఎన్ఆర్ఐ మిలినియం హల్ లో నేడు మధ్యాహ్నం 3.00 గంటలకు అంతడుపుల నాగరాజు బందం కళాకారులచే ప్రజా ప్రభుత్వం పిలిచింది సాంస్కతిక కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 2న జయ జయహే ప్రజాపాలన పేరుతో అలేఖ్య కళాబృందాలచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పథకాలు, సాధించిన విజయాలను వివిధ కళారూపాల్లో ప్రదర్శిస్తారని వివరిం చారు. అధిక సంఖ్యలో నగరప్రజలు హాజరుకా వాలని కలెక్టర్ కోరారు.

ప్రజా పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రంగయ్య
మండల నూతన కార్యదర్శిగా రత్నమాల



నవతెలంగాణ కాశిబుగ్గ

ప్రజా పోరాటాల ద్వారానే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. బుధవారం ఖిలా వరంగల్ మండల మహాసభ నాగపురి వెంకటేశ్వర్లు, పాముల ఉదయశ్రీ అధ్యక్షతన ఏసిరెడ్డి నగర్ రఘునాథ్ భవన్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండలం ప్రజా పోరాటాలకు పురిటిగడ్డగా ఉందన్నారు. ఈప్రాంతంలో సీపీఐ(కం)కు అనేక ఎదురు దెబ్బలు తగిలిన ఎర్రజెండాను నిలబెట్టిన ఘన చరిత్ర మండలానికి ఉందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ విధానాలు, మతోన్మాత విధానాలను నెత్తిన ఎత్తుకుందున్నారు. దేశంలో బడా కార్పొరేట్‌లుగా ఉన్న అదాని, అంబానీలకు ప్రభుత్వరంగ సంస్థలైన రైల్వే విమాన, ఎల్ఐసి, పోస్టల్, టెలికం వంటి రంగాలను అప్పనంగా కట్టబెడుతున్నారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 40చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మికులను కష్టాలపాలు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు చట్టాలను నిర్వీర్యం చేసి అన్నపూర్ణ దేశంగా ఉన్న భారతదేశాన్ని అభాగ్య దేశంగా మార్చారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీలను అమలు చేయాలన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఏరియా గైడ్ నళిగంటి రత్నమాల నివేదిక ప్రవేశపెట్టగా 24మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

మండల నూతన కార్యదర్శిగా రత్నమాల :

ఖిలా వరంగల్ మండల కమిటీ నూతన కార్యదర్శిగా నలిగంటి రత్నమాల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

రంగశాయిపేట కమిటీకి సీపీఐ(ఎం)తో సంబంధం లేదు

పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం లెనిన్‌నగర్‌లో రంగశాయిపేట ఏరియా కమిటీల పేరుతో బుధవారం జరిగిన సమావేశానికి సిపిఎం పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. లెనిన్‌నగర్‌లో 41,42,43,44 డివిజన్లకు సంబంధించి గత కొంతకాలంగా పార్టీ పిలిచి మాట్లాడి శాఖ మహాసభలు జరపమని చెబితే జరుపకుండా పార్టీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పార్టీ ఆమోదం లేకుండా లెనిన్‌నగర్‌లో వారికి వారే సభ నిర్వహించి జిల్లా మహాసభలకు 15మందిని డెలిగేట్స్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించిన మన్నూరు జ్యోతి, తాటికాయల రత్నం, ప్రత్యూష, దాసు, లావణ్య, మెహరున్నిసా, ముంతాజ్, ఉసిల్ల శ్రీనివాస్, ఉసిల్ల దీప, మాధవి, రమేష్‌లకు పార్టీతో ఎలాంటి సంబంధం లేదని తెలిపారు.

కరీమాబాద్ ఏరియా కు సంబంధించి అప్పాజీ వాణి, మేకల సరిత, గున్నాల ప్రభాకర్, మల్లు స్వరాజ్యం నగర్ నుండి ఎండి జుబేదా, కరీమాబాద్ చీర కవిత, మద్దూరు రవీందర్, ఉపేందర్, రెడ్డి, తదితరులు జిల్లా మహాసభలకు డెలిగేట్స్‌గా అర్హులు కారని, పార్టీతో వీరికి ఎలాంటి సంబంధం లేదని రంగయ్య తెలిపారు.

సీఐ రమణమూర్తితో ప్రాణ ముప్పే

తప్పుడు కేసులతో వేధిస్తున్నాడు..
చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఓడీసీఎంఎస్ చైర్మన్ ఫిర్యాదు



నవతెలంగాణ-నర్సంపేట

అధికార పార్టీ నాయకుల ప్రోద్భలంతో తప్పుడు కేసులు నమోదు చేసి వేధిస్తున్న సీఐ డీ.రమణ మూర్తిపై చర్యలు తీసుకోవాలని ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ కోరారు.ఈ మేరకు మంగళవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశాడు. సీఐ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ అధికార పార్టీ నాయకుల ఆదేశాలను ప్రత్యేక ఏజెండాగా అనుసరిస్తూ ప్రశాంతంగా ఉన్న నర్సంపేట ప్రాంతంలో భూవివాదాలను సృష్టిస్తున్నాడని ఆరోపించారు.పోలీసు స్టేషన్ ఆశ్రయించిన బాధితులను అధికార పార్టీ నాయకులను కలిసి సెటిల్ చేసుకోవాలని బెదిరింపులకు గురి చేస్తున్నాడన్నారు. 25 యేండ్లగా కొంత మంది మిత్రులతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న తనను పలు మార్లు పోలీసు స్టేషన్‌కు పిలిస్తూ అసభ్యంగా అవమానకరంగా మాట్లాడుతున్నాడని వాపోయాడు. మాధన్నపేట రోడ్డులోని సర్వే నెంబర్ 111/1/91, 111/1/92 లోని తన భూమిలో అధికార పార్టీ నాయకులు కొందరు మిట్టి పోసి ఆక్రమించారని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కనీసం సందర్శించకుండా నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ తనపై తప్పుడు కేసులు బనాయించి వేధింపులకు పాల్పడుతున్నాడని తెలిపారు. సెటిల్మెట్ చేసుకోకపోతే నాన్ బెయిలబుల్‌కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తానని బెదిరిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నాడన్నారు. కొందరు అధికార పార్టీ నాయకులు పోలీసు స్టేషన్‌ను అడ్డాగా చేసుకొని భూదందాలకు సెటిల్మెంట్‌లకు బాధితులను భయభ్రాంతులకు గురిచుస్తున్నారని వీరికి సీఐ కొమ్ముకాస్తున్నాడని విమర్శించారు. గిరిజన జాతి బిడ్డనైనా నాపై అధికారాన్ని అడ్డంపెట్టుకొని రాజకీయంగా, ఆర్థికంగా దెబ్బతీయాలని కుట్రతో నాన్ బెయిల్‌లబుల్ కేసులతో ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. సీఐ రమణమూర్తితో ప్రాణ భయం ఉందని అతని నుంచి రక్షణ కల్పించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

పక్కాగా సర్వే సమాచార నమోదు చేయాలి

బల్దియా కమిషనర్
డాక్టర్ అశ్విని తానాజీ వాకడే



నవతెలంగాణ-వరంగల్

పక్కాగా సర్వే సమాచార నమోదు చేయాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని మెప్మా సమావేశ మందిరంలో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా నమోదు తీరును కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సమాచారంలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జరగడానికి ఎన్యుమరేటర్లు ఆపరేటర్లు కలిసి సంయుక్తంగా నిర్వహిస్తారని ఈ మొత్తం అదనపు కమిషనర్ డిప్యూటీ కమిషనర్ లు పన్నుల అధికారి తో పాటు సూపర్ వైజర్ లు పర్యవేక్షిస్తారని ఒక్కో దరఖాస్తు డేటా నమోదు చేయడానికి కనీసం 10నిమిషాల సమయం పడుతుందని, నెట్‌వర్క్ సమస్యలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. తొలి రెండు రోజులు డేటా నమోదు మందకొడిగా కొనసాగిన తరువాత పుంజుకుంటుందని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. నగర పరిధిలో డేటా నమోదుకు బల్దియా ప్రధాన కార్యాలయంతో పాటు వివిధ ప్రైవేటు కళాశాల ల్లో కుడా డేటా నమోదు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి, పన్నుల అధికారి బిర్రు శ్రీనివాస్, ఆర్వో షహజాది బేగం, టీఎంసీ రమేష్ తదితరు లు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రంలోని ఎం.ఆర్.సి. కార్యాలయంలో బుధవారం ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా కార్యాలయంలో పునరుత్పాదకశక్తి వనరులు అంశంపై మండల స్థాయిలో వ్యాసరచన పోటీలను మండల విద్యా శాఖాధికారి బైరి సరళ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ. సరళ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షల్లో పాల్గొనాలని సూచించారు. వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి కె.జి.బి.వి పాఠశాల కు చెందిన డి.స్వాతి,ద్వితీయ బహుమతి ఉప్పరపల్లి హైస్కూల్ నుండి ఏ.సాత్విక, తతీయ బహుమతి కె.జి.బి.వి. పాఠశాల కు చెందిన బి.స్రవంతిలు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 29న శంభునిపేట హైస్కూల్ లో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని ఎం.ఈ. ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలేపల్లి రవి, వెంకటేశ్వర రావు,రామకష్ణ, యశోద మరియు ఎం.ఆర్.సి.సిబ్బంది స్వప్న, సీఆర్పీలు సంపత్, స్వామి, బాలు తదితరులు పాల్గొన్నారు.

20 లీటర్ల గుడుంబా స్వాధీనం, సామాగ్రి ధ్వంసం



నవతెలంగాణ-నెక్కొండ

మండంలోని హరిచంద్రు తండాలో అక్రమంగా నాటుసారా తయారీ చేస్తున్న తయారీ కేంద్రంపై బుధవారం పోలీసులు దాడులు చేసి నాటు సారా స్వాధీనం చేసుకోవడంతో పాటు సామాగ్రి ధ్వంసం చేశారు. హరిచంద్రుతండాకు చెందిన జె.రవి అక్రమంగా గుడుండా తయారు చేస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీ చేయగా 20 లీటర్ల గుడుంబా గుర్తించి, 400 లీటర్ల బెల్లం పానకం, తయారీ సామాగ్రిని ధ్వంసం చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. నాటుసారా స్వాధీనం చేసుకుని రవిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

కేంద్ర విధానాలతో బీడీ కార్మికులకు నష్టం

- యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసిం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల బీడీ కార్మికులకు తీవ్రనష్టం వాటిల్లుతుందని బీడీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి కాసిం అన్నారు. బుధవారం యూనియన్ సమావేశం గోలి కవిత అధ్యక్షతన లక్ష్మీపురంలో నిర్వహించగా కాసిం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బీడీ కార్మికులపై జీఎస్టీ పన్ను, ఆకుపై, పొగాకుపై, బీడీ కట్టలపై ముద్రించి బీడీ పరిశ్రమను ఆర్థికంగా దెబ్బతీశాడని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కుమార్, లక్ష్మి, సరళ, శారద, కరీం, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రంగశాయిపేట శాఖ కార్యదర్శుల ఎన్నిక



నవతెలంగాణ-కాశిబుగ్గ

సీపీఐ(ఎం)రంగశాయిపేట ఏరియా కమిటీ పరిధిలోని 13శాఖల కార్యదర్శిలను బుధవారం 42వ డివిజన్ లెనిన్‌నగర్‌లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. రంగశాయిపేట ఏరియా కమిటీ సమావేశాలు బుధవారం మన్నూరు జ్యోతి అధ్యక్షతన లెనిన్‌నగర్‌లో నిర్వహించగా ఆ పార్టీ నాయకులు తాటికాయల రత్నం, ప్రత్యూష, ఓదెలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగశాయపేట ఏరియాలో దాదాపు 20ఏండ్లుగా పార్టీలో పని చేస్తూ బూర్జువ పార్టీలు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన భూ పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించా మన్నారు. అనంతరం నర్సంపేటలో జరిగే జిల్లా మాసభలకు ఏరియా కమిటీ నుండి 15మంది డెలిగేట్స్‌ను ఎంపిక చేశారు. నూతన కార్యద ర్శులుగా ఎంపికైన వారిలో మన్నూరు జ్యోతి, రత్నం, ప్రత్యూష, ఓదెలు, సింగారపు దాసు, లావణ్య, మరున్నిసా, ముంతాజ్, ఊసిల్ల శ్రీనివాస్, దీప మాధవి, రమేష్‌లు ఉన్నారు.

రుణమాఫీతో రైతులకు తిరిగి కొత్త రుణాలు



నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వం రెండు లక్షలలోపు రైతులకు రుణమాఫీ చెయ్యడంతో రైతుల్లో హర్షాతి రేకాలం వ్యక్తం చేస్తున్నారని, రుణమాఫీ పొందిన రైతులకు మరింత పెంచి రుణాలు అందుకోవడంతో రైతన్నల్లో ఆనందాలు వెల్లవడుతున్నాయని నెక్కొండ వ్యవసాయాధికారి నాగరాజు తెలిపారు. మండలంలో ఇటీవల రుణమాఫీ పొందిన రైతులతో బుధవారం ఏఓ మాట్లాడుతూ రైతుల స్పందనపై ఆరా తీసినట్లు చెప్పారు. నెక్కొండ మండలంలో రెండు లక్షలోపు ఉన్న 8325 మంది రైతులు 61.60 కోట్లు పంట రుణ మాఫీ జరిగిందన్నారు. రుణమాఫీ పొందిన రైతులు బ్యాంకుల్లో కొత్త రుణాలు అందుకుని పంటల ఖర్చులకు, పెట్టుబడులకు, కూలీలకు, ఎరువుల కోసం వినియో గించుకుంటున్నారని, కొత్త రుణాలతో రైతుల మొఖాల్లో ఆనందం కానవస్తోందన్నారు. మండలంలోని సాయిరెడ్డిపల్లెకు చెందిన రైతు పెండ్లి రవితో ఏఓ మాట్లాడారు. రుణ మాఫీ, కొత్త రుణంపై రైతు రవి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీతో సంతోషంగా ఉందంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నెక్కొండకు చెందిన కొమ్మొండ్డి పూలమ్మ, జాటోత్ వినోదలతో ఏఓ మాట్లాడగా ఆ రైతులు సైతం హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు వ్యవసాయరంగంలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు.

డిసెంబర్ 2న మాస్ రాష్ట్రస్థాయి సమావేశం

నవతెలంగాణ-వర్ధన్నపేట

పార్టీలకు, సంఘాలకు అతీతంగా మాదిగ జాతిని ఒకే వేదిక మీదకు తీసుకు రావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం వ్యవస్థాపక అధ్య క్షులు మిద్దెపాక రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవీందర్ మాట్లాడారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
గురువారం | నవంబర్ 28, 2024 | www.navatelangana.com

సమగ్ర సర్వేపై డాటా ఎంట్రీ

నవతెలంగాణ-శాయంపేట



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేను ఎన్యుమరేటర్లతో ఇంటింటి సర్వే చేపట్టింది. గ్రామాల్లో సర్వే పూర్తి కావడంతో, సర్వేసమాచారాన్ని డాటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో, గ్రామపంచాయతీ కార్యాలయాలలో, బిట్స్ కళాశాలలో సమగ్రసర్వేను డాటా ఎంట్రీ చేయిస్తున్నారు. ఎన్యుమరేటర్లు సమాచారాన్ని చెప్తుండగా ఆపరేటర్లు డాటా ఎంటర్ చేస్తున్నారు. శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ బుధవారం డాటా ఎంట్రీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రత్నమాల, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ జావిద్ శాయంపేట చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన 300 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా, బిపి, షుగర్, ఈసీజీ, రక్తపరీక్షలనునిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ కు రిఫర్ చేశారు. వ్యాధుల బారినపడకుండా ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఈ శిబిరంలో జీఎం సుమన్ రావు, వైద్య సిబ్బంది అజయ్, స్వాతి, సోనా, శ్రీలక్ష్మి, కుమార్, హరికృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని తహరాపూర్ గ్రామంలోని శివాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం బుధవారం కన్నులపండుగగా జరిగింది. వేద పండితులు, రుత్వికులు కాసుల చంద్రశేఖరశాస్త్రి, గోపికృష్ణ శర్మ, కొండే నారాయణ దత్తుశర్మ, జన్మంచి నాగరాజుశర్మ, గూడ రాఘవేంద్రశర్మలు వేదమంత్రోచ్చారణల మధ్య ఆవాహిత మండల పూజ హవనములు, గర్త సంస్కారం, నవరత్నన్యాసం, యంత్రప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించి క్రేన్ సహాయంతో ధ్వజస్తంభ ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమంలో పున్నం పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ జిన్నా రాజేందర్, నిమ్మల మహేందర్, కుక్కల బిక్షపతి, పాకాల ప్రతాపరెడ్డి, బడుగు రవీందర్, కేతిపల్లి ఆదిరెడ్డి, గాజర్ల సదానందం, నిమ్మల రమేష్, పున్నం రామ్ రెడ్డి, చందనాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాకకు చెందిన కోగీల తిరుపతి తల్లి ఎల్లమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మరణించింది. బుధ వారం మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి ఆమె భౌతిక కాయా నికి పూల మాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సా నుభూతి తెలియజేశారు. ఆయనవెంట పార్టీ మండల యూత్‌అధ్యక్షులు మార పల్లి మోహన్, నాయకులు దాసి శ్రావణ్ కుమార్, గాజే రాజేందర్, మారపల్లి నందం, సావుళ్ళ కిష్టయ్య, అమ్మ అశోక్, కరణ్ బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


నేటి నుంచి కేయూలో జాతీయ సదస్సు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేయూ సోషియా లజీ, సోషల్ వర్క్ విభాగం నేతత్వంలో నేటి నుంచి 28, 29 తేదీల్లో 'గ్లోబలైజేషన్ డెవలప్మెంట్ అండ్ సోషల్ ట్రాన్స్‌ఫార్మేషన్ : మ్యాపింగ్‌ది ట్రాజెక్టోరీస్ ఆఫ్ సోషల్ ఇన్స్టిట్యూషన్ అండ్ ప్రాసెస్ ఇన్ కంటెంపరీ ఇండియా' అనే అంశంపై జాతీయ సదస్సు జరుగుతోందని సోషియాలజీ విభాగాధిపతి సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ తౌటం శ్రీనివాస్ తెలిపారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎర్రబెల్లి విద్యార్థి

నవతెలంగాణ-వేలేరు



ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా వేలేరు మండల స్థాయిలో 'రెన్యువబుల్ ఎనర్జీ సోర్సెస్' అనే అంశంపై మండలంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించగా మండలస్థాయిలో ప్రథమస్థానంలో జెడ్పిహెచెస్ ఎర్రబెల్లి విద్యార్థి భూక్యసాయి కిరణ్, రెండవ స్థానంలో జెడ్పీహెచ్ఎస్ మల్లికుదుర్ల విద్యార్థి ఎం.అజయ్, మూడవస్థానంలో సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థిని నీతూ నిలిచారు. 28న గురువారం జరిగే హనుమకొండ జిల్లా స్థాయి పోటీల్లో మొదటిస్థానంలో నిలిచిన సాయికిరణ్ పాల్గొననున్నట్లు ఎంఈవో ఎం.చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను కాంప్లెక్స్ హెచ్ఎం జి.రాజన్న, హెచ్ఎం చంద్రమౌళి, శీను విద్యానంద్, ఫాదర్ ఎర్ర కిరణ్‌కుమార్, ఉపాధ్యాయ, విద్యార్థి బృందం, అభినందించారు.

దాడి చేసిన వ్యక్తులపై కేసు

నవతెలంగాణ-ఆత్మకూరు

కుటుంబ ఆస్థితగాదాల్లో దాడికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జే. పరమేశ్వర్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని గూడెప్పహాడ్ కు చెందిన తన తండ్రి పెండ్యాల సాంబరెడ్డి, సోదరుడు సునిల్‌రెడ్డిలు ఈనెల 20న తనను, తన సతీమణిని అసభ్యకరంగా ధూషిస్తూ దాడికి పాల్పడడంతో తనకు ప్రాణ హాని ఉందని రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అజీజ్ ఖాన్ ప్రమాణస్వీకారం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన మొహమ్మద్ అజీజ్ ఖాన్ ప్రమాణ స్వీకార మహోత్సవం నేడు గురువారం ఉదయం 10.30 గంటలకు జిల్లా గ్రంథాలయ సంస్థలో నిర్వహించనున్నారు.

కేంద్ర విమానయాన శాఖ మంత్రిని కలిసిన సీఎం, ఎంపీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి కింజారపురామ్మోహన్‌నాయుడు సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో నాలుగు కొత్త విమానాశ్రయాల ఏర్పాటుపై మంత్రితో చర్చించారు. ముఖ్యంగా వరంగల్ మామూనూరు విమానాశ్రయం పనులు త్వరితగతిన పూర్తి చేసి విమాన రాకపోకలు ప్రారంభించాలని ఎంపీ కావ్య మంత్రిని కోరారు. దీనికి మంత్రి వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలంగా ఉందని రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతులు, భూ సేకరణ పూర్తి చేస్తే రెండేళ్లలో విమానాల రాకపోకలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. దీనిపై సీఎం వరంగల్ నాగరాన్ని రాష్ట్ర రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు ఇటీవలే వరంగల్ పట్టణ సమగ్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్, ఓఆర్ఆర్, విమానాశ్రయ ఏర్పాటుకు రూ.4వేల కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు అన్ని విధాలా సహకారం అందిస్తామని అన్నారు. దీంతో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎయిర్ పోర్ట్ అథారిటీకి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పెన్షన్‌ల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠినచర్యలు

- **తెలంగాణ రాష్ట్ర సెర్ప్ డైరెక్టర్ గోపాల్‌రావు**



నవతెలంగాణ-శాయంపేట

ఆసరా పెన్షన్‌ల పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠినచర్యలు తప్పవని తెలంగాణసెర్ప్ డైరెక్టర్ గోపాల్‌రావు హెచ్చరించారు. ఆసరా పింఛన్లలో చోటు చేసుకుంటున్న అక్రమాలను అరికట్టడానికి సెర్ప్ డైరెక్టర్ మండలంలో ఆకస్మిక తనిఖీలు చేశారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆసరా పింఛన్ల అక్విటేషన్‌ను పరిశీలించారు. లబ్ధిదా రులు పింఛన్ల కోసం బయో మెట్రిక్‌లో వేలిముద్రలు వేయక పోవడంతో పంచాయతీ కార్యదర్శి వేలిముద్ర ద్వారా పింఛన్లు పంపిణీ చేసిన లబ్ధిదారుల నుండి అక్విటేషన్ లో సంతకాలను తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వేలు ముద్రలు వేయకుండా పింఛను తీసుకుంటున్న పింఛన్ లబ్ధిదారుల ఇళ్ల వద్దకు క్షేత్ర స్థాయిలోవెళ్లి వివరాలు సేకరించారు.

గ్రామపంచాయతీ వద్దకు వెళ్లి పెన్షన్ తీసుకుంటున్నారా ? అని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్‌ను కుటుంబ సభ్యులు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. కొంతమంది లబ్ధిదారులకు ఫోన్‌చేసి వివరాలు సేకరించారు. మంచంలో ఉండి లేవలేని స్థితిలో ఉన్న వారికి మాత్రమే పంచాయతీ కార్యదర్శి వేలిముద్ర వేసికుటుంబ సభ్యులకు పెన్షన్ ఇవ్వాలని, ఆరోగ్యవంతులకు వారి వేలిముద్రతోనే పెన్షన్ ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆసరా పింఛన్ల లబ్ధిదారులు మరణించినట్లయితే వారి పేరు తొలగించాలని సూచించారు. పింఛన్లలో అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరికలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఆసరా పింఛన్ల ఏపీఎం శ్రీనివాసస్వామి, ప్రాజెక్టు మేనేజర్ గోవర్ధన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఫణిచంద్ర, ఎంపీఓ రంజిత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలమేరకు పనిచేస్తేనే ప్రభుత్వాలకు మనుగడ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రజల ఆకాంక్షలు నెరవేర్చితేనే ప్రభుత్వాలకు మనగడ ఉంటుందని, ప్రజలకిచ్చినహామీలను అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేసినప్పుడే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమై సుస్థిరపాలన నెలకొంటుందని ఉస్మానియా యూనివర్సిటీ సోషల్‌సైన్స్ మాజీ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం కేయూసెనేట్ హాల్‌లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'తెలంగాణ రాష్ట్రఆకాంక్షలు, వాగ్దానాలు-రాజకీయ పనితీరు' అనే అంశంపై జాతీయ సదస్సు రాజనీతిశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కే.శ్రీనివాసులు మాట్లాడుతూ అణగారిన ప్రజలను జీవితాంతం ఆర్థికంగా, ఆత్మగౌరవంతో జీవించేలా చేసేవే నిజమైన సంక్షేమపథకాలను కులం,మతం, ఓట్లు, సీట్లు, రాజకీయ అధికార ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వాలు తీసుకువస్తే పాలకులే సమాజాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టినట్టవుతుందన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ ప్రజల ప్రజాస్వామిక, ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చలేక పోయిందని, ప్రలోభ పూరిత వాగ్దానాలు, మాటలతో పాలన కొనసాగించడం వల్లనే అధికారం కోల్పోయిందన్నారు.

2014-23 వరకు తెలంగాణ విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందని, విశ్వవిద్యాలయాల అభివృద్ధికి, నాణ్యమైన పరిశోధనలకు సరిపడా నిధులు కేటాయించకపోవటం, ఖాళీగాఉన్న అధ్యాపక ఖాళీలను భర్తీ చేయకపోవడంతో నేడు విశ్వవిద్యాలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ అడప సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం ఎన్నో చారిత్రాత్మక సామాజిక, ప్రజాస్వామిక, సాంస్కృతికోద్యమాలకు పురిటిగడ్డ అని, ఈ మట్టిలో పుట్టిన ప్రతిబిడ్డ ధిక్కారస్వరానికి,చైతన్యానికి ప్రతీక అన్నారు. నేటితరం విద్యార్థులు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వస్తున్న మార్పులను శాస్త్రీయ దృక్పథంతో అవగాహన చేసుకొని ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

నేటికీ దేశంలో, రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి కుల, మతాలను ఉపయోగించుకోవడం చాలా దురదృష్టకరమన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను విస్మరిస్తే ప్రజలే ప్రభుత్వాలను విస్మరిస్తారనే విషయాన్ని అధికార రాజకీయ పార్టీలు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ.హరిప్రసాద్, ప్రొఫెసర్ టి.మనోహర్, ప్రొఫెసర్ ఆర్.మల్లికార్జునరెడ్డి, ప్రొఫెసర్ వి.రామచంద్రంలు ప్రసంగించిన అనంతరం విద్యార్థులకు, ప్యానల్స్ స్పీకర్లకు మధ్య ప్రశ్నలతో కూడిన సమాధానాల చర్చ కొనసాగింది. ఈ కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్‌స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డంకృష్ణయ్య,డాక్టర్ వి.సత్యనారాయణ, డాక్టర్ వి.నాగరాజు, డాక్టర్ లలి త కుమారి, డాక్టర్ విజయ్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ టి.సంజీవ్, రీసెర్చ్‌స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందాం : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-ఆత్మకూరు




భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి తిరుపతి అన్నారు. భారత రాజ్యాంగం 75 ఏండ్ల దినోత్సవం సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆత్మకూర్ మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో బాలురలతో కలిసి భారత రాజ్యాంగ పీఠిక ను చదువుతూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం అందిస్తూ రూపొందించిన రాజ్యాంగాన్ని దేశ పౌరులందరు గౌరవించాలని, పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పిస్తూ సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లను పొందపరుస్తూ, వెనుక బడినవర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతగానో కృషిచేశారని, కానీ నేటి పాలకులు రాజ్యాంగంలో పొందపరిచిన హక్కులను అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

రిజర్వేషన్లను తొలగించే కుట్రచేస్తున్నారని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే దేశంలో అణగారిన వర్గాల అభివృద్ధి జరుగుతుందని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవలసిన బాధ్యత అందరి మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, నాయకులు లక్ష్మీ తేజ, శ్రీకాంత్, రాజేష్, అనిల్, నవీన్, చంటి, శివ, మహేందర్ లు పాల్గొన్నారు.

పింగిళి కళాశాల జాబ్ మేళాకు విశేష స్పందన

నవతెలంగాణ-నయీంనగర్



పింగిళి మహిళా కళాశాలలో టీఎస్‌కేసి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మెగా జాబ్ మేలకు కు విశేష స్పందన లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమౌళి తెలిపారు. మహిళా కళాశాలైన పింగిలి కళాశాల ప్రతి సంవత్సరం ఈ జాబ్ మేళాలను నిర్వహిస్తుందని అది ఉమ్మడి వరంగల్ జిల్లాకే గర్వకారణమని అన్నారు. కళాశాల ముఖ్య ఉద్దేశం విద్యార్థుల ఉత్తీర్ణత , ఉద్యోగాలను కల్పించడం, హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల తరువాత స్థానంలో వరంగల్, హనుమకొండ పట్టణాలు ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించుటకు ఎంతో అనుకూలమైన నగరాలని, ఇలాంటి చోట్ల జాబ్ మేళాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో అవగాహన స్థాయి పెరుగుతుందని అన్నారు. ఈ మేళాలో టేలి పెర్ఫార్మెన్స్, హెచ్డిఎఫ్సి, త్రెడ్స్ ఐటి, ముత్తూట్ ఫైనాన్స్, నైపుణ్య టాక్స్ కన్సల్టెంట్, నిర్ మన్ ఆర్గనైజేషన్స్, ఎంపవర్ మెంట్, సర్వీసెస్ టాటా డ్రైవ్ ,ధ్రువంత్ సొల్యూషన్స్, ముత్తూట్ గ్రూప్, మెట్ ఫ్లస్, , కంపెనీలు మొదలగు మొత్తం14 కంపెనీలు కళాశాల జాబు మేళలో పాల్గొనగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 845 లో 655మంది హాజరవ్వగా అందులో 155మందిని వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఐపీఎస్సీకో-ఆర్డినేటర్, మెంటర్‌ను అభినందించారు.

టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావును కలిసిన నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూరు



బుధవారం టెస్కబ్ చైర్మన్ మార్నేని రవిందర్ రావు జన్మదిన సందర్భంగా ఆయన స్వగృహంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏరుకొండ రవీందర్‌గౌడ్ ఆయనను కలిసి బోకే అందించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్‌తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బొయగాని సంపత్ కుమార్, కాంగ్రెస్ మండల నాయకులు లస్కర్ చందర్ లు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు

చర్లపల్లిలో అంబేద్కర్ విగ్రహం పున:ప్రతిష్ట

'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని చర్లపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత ప్రధాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి తల లేకుండా 'నవతెలంగాణ ' కంటపడడంతో 'భారత రాజ్యాంగ నిర్మాతకు అవమానం' అనే కథనం ప్రచురించడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్‌రావు, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ స్పందించి వెంటనే విగ్రహానికి మరమ్మత్తులు చేయించి కలర్స్ వేసి పూలమాలవేసి ముస్తాబు చేశారు. అలాగే పాఠశాలల ఆవరణ అంతా శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించేలా ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని కోరారు. ఇకపై మహనీయుల విగ్రహాలను ధ్వంసంచేసే వారిపై కఠినచర్యలు తప్పవని అన్నారు.

'నవతెలంగాణ' దినపత్రిక కథనంతో అంబేద్కర్ విగ్రహానికి పూర్వ వైభవం వచ్చిందని గ్రామస్తులు నవతెలంగాణ పత్రికను అభినందించారు.

సెయింట్ మేరీస్ విద్యార్థికి బ్రాంజ్ మెడల్

నవతెలంగాణ-హసన్‌పర్తి



తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-17 విద్యార్థులకు హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలలో గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్‌పర్తి సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి జన్ను నిశాంత్ బ్రాంజ్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ పాకాల తిరుమలేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిశాంత్‌ను ఘనంగా సత్కరించారు. నిశాంత్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం వెలుగటి కల్పనారెడ్డి, ఎలక రాజు, సదానందం, గడ్డం వెంకటేశ్వర్లు, గంజి బద్రీ నారాయణరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-దామెర

బాల్యవివాహాలను నిర్మూలించాల్సిన అవసరం ఉందని తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మిదేవి అన్నారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సును ఎన్జీవో జ్ఞానేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ చిన్నవయసులోవివాహాలు చేయడం మూలాన అనేకమైన శారీరక రుగ్మతలు ప్రబలుతాయని అన్నారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. బాల్యవివాహాలపై విద్యార్థులు తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగినచో తమ దష్టికి తీసుకురావాలన్నారు. డాక్టర్ మంజుల మాట్లాడుతూ 18ఏళ్ల దాటిన తర్వాతనే పిల్లలకు వివాహాలు చేయాలని కోరారు. చిన్నవయసులో వివాహాలు చేయడం వలన అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాణి, గిర్దావర్ సంపత్, పంచాయతీ సెక్రెటరీ మనోహర్, ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ పెంచాలి

- **యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు**



నవతెలంగాణ-ఆత్మకూరు

కస్తూర్బా గురుకుల విద్యాలయంలో అన్ని చేస్తున్న మహిళ ఉపాధ్యాయులకు, నాన్‌టీచింగ్ సిబ్బందికి మినిమం టైంస్కేల్ మంజూరు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తిరుమలగిరి గ్రామంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో రాష్ట్ర కమిటీ ఆదేశాలు మేరకు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కేజీబీవీ సిబ్బందికి హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, కేజీబీవీ పాఠశాలలో నైట్ వాచ్‌మెన్ కేర్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వాడుకోవద్దన్నారు. చైల్డ్ కేర్‌సెలవులను మంజూరు చేస్తూ ప్రభుత్వం వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో అందరితో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు చైర్మన్‌ను కలిసిన జీఎస్ఆర్

నవతెలంగాణ-శాయంపేట



హైదరాబాదులోని అసెంబ్లీలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ బీఆర్. నాయుడును బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు మా సిఫారసు లేఖల ద్వారా స్వామి వారి దర్శనానికి వస్తే అనుమతించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ నరసింహా చార్యులు ఉన్నారు.

డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నడికూడ



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని, రాయపర్తిలోని పీహెచ్‌సిని డీఎంహెచ్ఓ డాక్టర్ అల్లేమ్ అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యసిబ్బంది ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో వుండాలని, ఓపి పెషేంట్‌లకు రోజు బీపీ, షుగర్ పరీక్షలు చేయాలన్నారు. లింగ వివక్షపై ప్రజలను చైతన్యం చేయాలని తెలిపారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో అలాగే గ్రామ పంచాయతీ లో ప్రజలను సమావేశపరచి ఆడపిల్లలపై జరుగుతున్న సాంగిక అసమానతలను అరికట్టాలని కోరారు. ఈ తనిఖీల్లో పల్లె దావఖాన డాక్టర్ సిరికొండ అనూహ్య , సిబ్బంది పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో జ్యోతిరావు పూలే విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-దామెర



జేఎన్ఎస్‌లో నిర్వహించిన హనుమకొండ,వరంగల్ జిల్లా స్థాయి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్స్-2024 పోటీల్లో మండలంలోని ఓగులాపూర్ ఎస్‌బీఐటీ ప్రాంగణంలోని మహాత్మ జ్యోతిరావులే బాలుర పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ క్రీడల్లో విద్యార్థులు అండర్-8,10,12 విభాగాల్లో పాఠశాలకు చెందిన సిహెచ్.గౌతం, మణిదీప్, సుశాంత్, హర్షిత్, సిద్ధార్థ, రాకేష్, వర్షిత్,నందు, వరుణ్, తేజ్, శ్రీవర్ధన్, అక్షిత్, సుజిత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతులు 8, ద్వితీయ బహుమతులు 13, తతీయ బహుమతులు 9, మొత్తంగా 30 పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్రిన్సిపాల్ యాదగిరి పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్, రేణుక, రజిత, పీడీ శ్రీకాంత్, శ్రీనాథ్ విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించాలి

నవతెలంగాణ-వేలేరు



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనాన్ని మాత్రమే అందించాలని తహసిల్దార్ కోమి, ఎంపీడీవో లక్ష్మీప్రసన్నలు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ వేలేరు పాఠశాలలో ఎంఈవో మొగిలిచర్ల చంద్రమౌళి ఆధ్వర్యంలో మండలంలోని హెచ్ఎంలు, అంగన్‌వాడీటీచర్లకు మధ్యాహ్న భోజన పంపిణీ పరిశుభ్రంగా జరిగేలా తీసుకోవలసిన జాగ్రతలపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా ముఖ్యఅతిథులుగా హాజరైన తహసిల్దార్, ఎంపీడీవోలు మాట్లాడుతూ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పంపిణీలో పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మధ్యాహ్న భోజన పంపిణీ జరగాలని పంపిణీ చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో , ఎంపీ ఓ విమల, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అంగన్వాడి సూపర్వైజర్ విజయ, ఎన్.ప్రవీణ్ కుమార్, కాంప్లెక్స్ హెచ్ఎంలు జి.రాజన్న, శ్రీదేవి, టీజీఆర్ఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్‌కుమార్, కెజిబివి ఎస్ఓ శ్రవంతి, హెచ్ఎంలు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

యూనియన్ నేతకు బీఆర్ఎస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ-ఎన్‌జీఓస్ కాలనీ



సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఎన్నికల ప్రచారానికి వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రటరీ శంకర్‌రావుని 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్, నాయకులు నార్లగిరి రమేష్‌ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అర్బన్‌జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజ్, ఎండి.అఫ్జల్, కోండ్ర శంకర్, ఎండి.హుస్సేన్, దువ్వ నరేష్, ఎండి.యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడల నిర్వహణకు ఏర్పాట్లు : ఎంపీడీఓ



నవతెలంగాణ-మంగపేట

ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ క్రీడల కోసం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి బధ్రు తెలిపారు. బుధవారం మండల విద్యాధికారి పొదెం మేనక అధ్యక్షతన ఎంఆర్సి భవనంలో సీఎం కప్ క్రీడల నిర్వహణ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో భద్రు హాజరై మాట్లాడుతూ డిసెంబర్ 7, 8వ తేదీలలో సీఎం కప్ క్రీడలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ క్రీడల్లో పాల్గొనదలచిన వారు ఆయా గ్రామాలలోని పాఠశాలల్లో లేదా పంచాయతీ కార్యదర్శులను సంప్రదించి పాల్గొనదలచిన క్రీడాంశాలలో తమ పేరును నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీడీలు పాల్గొన్నారు.

ఘనంగా ఎరిస్ 55వ ఫౌండేషన్ డే



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో పసర లక్నవరం అగ్రి మాల్ లో బుధవారం ఎరిస్ 55వ ఫౌండేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో కేక్ కట్ చేయించి వేడుకలు జరుపుకున్నారు. ఎరిస్ అగ్రో లిమిటెడ్ ప్రతినిధులు సురేష్, చందర్‌లు మాట్లాడుతూ రైతాంగానికి వ్యవసాయంలో గత 55 సంవత్సరాలుగా ఎరిస్ విశిష్ట సేవలను అందిస్తోందని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవలను రైతులకు అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిమాల్ యజమాని రాజేందర్ రెడ్డితో సహా పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓ, టీఏ, ఈసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రానున్న మూడు నెలలు ఉపాధిహామీ పనులు చేపట్టడం కీలకమని తెలిపారు. వేతన రేటు పెంచేందుకు కార్యచరణ ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఉపాధి హామీ వేతన రేటు జిల్లాలో ప్రస్తుతం రూ.198 ఉందని రూ.250కి పైగా పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం 23,38,117 పని రోజులు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 18,32,324 పని రోజులు పూర్తి చేసినట్లు తెలిపారు. పల్లె, పట్టణ ప్రకృతి వనాల నిర్వహణ మెరుగ్గా ఉండాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం జరగాలని, ఇందుకు పర్యవేక్షణ చేయాలని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలను గుర్తించి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎంపీడీఓలు సహాయ ఎన్నికల అథారిటీగా వ్యవరిస్తారని తెలిపారు. ప్రజాపాలన-ప్రజా విజయోత్సవ వేడుకల సందర్భంగా డిసెంబర్ మొదటి తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించాలని ఆదేశించారు. మల్హర్‌లో 18శాతం మాత్రమే పూర్తి చేసారని వేగం పెంచాలని తెలిపారు. ఆపరేటర్లు కూడా 64మంది ఉన్నారని, గ్రామీణ ప్రాంతాల్లో డేటా నమోదులో వేగం పెంచాలని ఆదేశించారు. 21 శాతం కాటారం ఉందని తెలిపారు. మున్సిపాలిటీలో 118మంది డేటా నమోదు చేస్తున్నారని అవసరమైతే ఆ సిబ్బందిని ఉపయోగించుకోవాలన్నారు. డేటా ఫారాలు బయటికి వెళ్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్డీఓ నరేష్, డీపీఓ నారాయణరావు పాల్గొన్నారు.

మెనూలో క్వాలిటీ, క్వాంటిటీ పాటించాలి

వసతిగృహాల విద్యార్థులకు అందించే మెనూలో క్వాలిటీ, క్వాంటిటీ పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్సి, బిసి బాలికల పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులను సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గీజర్‌లు ఏర్పాటు చేసి వేడి నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు ఏర్పాటు చేస్తామని, కావాల్సిన పుస్తకాలు వివరాలు జాబితా ఇవ్వాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఎస్సీ హాస్టల్‌లో సీసీ కెమెరాను పరిశీలించి మెనూ పాటించాలని ఆదేశించారు. బీసీ సంక్షేమ అధికారి శైలజ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు, సహాయ బిసి సంక్షేమ అధికారి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



సహకార సంఘాలు అత్యంత కీలకం



నవతెలంగాణ-భూపాలపల్లి

వ్యవసాయంలో రైతులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాల నిర్వహణలో సహకార సంఘాలు చాలా కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటుపై రెవెన్యూ, సహకార, వ్యవసాయ, ఉద్యాన, మత్స్య, పశు సంవర్ధక, వరంగల్, కరీంనగర్ డిసిసిబి డిజిఎం, ఎజిఎంలతో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడా రు. నిరుపేదలు, రైతుల సంక్షేమం కోసం నూతన బహు ళార్ధ మత్స్య, గొర్రెల పెంపకందారులు, వ్యవసాయ, ఉద్యా న, కల్లుగీత కార్మికులు, మహిళా స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం సహకారశాఖ ఆధ్వర్యంలో 10 సహకార సంఘాలు ఉన్నాయని, అదనంగా 8 బహుళ ప్రయోజన సహకార సంఘాల ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో 123, జిల్లా సొసైటీ 1లో మత్స్యకారుల సంఘాలు న్నాయని తెలిపారు. పశు సంవర్ధక శాఖ పరిధిలో 154, వ్యవసాయ శాఖ పరిధిలో 8రైతు ఉత్పత్తి ససంఘాలు ఉన్నట్లు పేర్కొన్నారు. సహకార సంఘాలు ఏర్పాటు వల్ల ఎక్కువ మంది వ్యవసాయ అనుబంధ రంగాలకు సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సహ కారశాఖ అధికారి వాల్యానాయక్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, ఉద్యానవన శాకాధికారి సంజీవరావు, పశుసం వర్ధకశాఖ అధికారి కుమారస్వామి, మత్స్యశాఖ అధికారి అవి నాష్, కరీంనగర్ డీసీసీబీ డీజీఎం బ్రహ్మానందరావు, వరం గల్ డీసీసీబీ ఎజిఎం స్రవంతి, నాబార్డు డీడీఎం రవి తది తరులు పాల్గొన్నారు.

చేతి పుస్తకంను ఆవిష్కరించిన కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

వైద్య ఆరోగ్య శాఖ తయారు చేసిన ప్రజా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం చేతి పుస్తకం (హ్యాండ్ బుక్)ను బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తన చాంబర్లో ఆవిష్కరించారు. ఆరోగ్య పరిరక్షణలో ప్రజలు అనుసరించాల్సిన ఆరోగ్య సూత్రాలు ఈ పుస్తకంలో పొందుపరచబడినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులకు ఎంఓలకు, ప్రోగ్రాం అధికారులకు ఈ పుస్తకం మార్గనిర్దేశంగా ఉపయోగపడుతుందని వివరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్యాధికారి మధుసూదన్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డెమోలు తదితరులు పాల్గొన్నారు.



అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రం లోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నవంబర్ 29న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణపై అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ, సంపత్‌రావుతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించి కలెక్టర్ మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. నవంబర్ 29న రాష్ట్రం నుంచి ప్రజా ప్రభుత్వం పిలిచింది పేరుతో అంతడుపుల నాగరాజు సారథ్యంలో ములుగు జిల్లాకు వచ్చి కళా ప్రదర్శనలు చేస్తుందన్నారు. రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాష్, డిడబ్ల్యుఓ శిరీష, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తుల రవి, డిపిఆర్ఓ రఫీక్, ములుగు తహసీల్దార్ విజయభాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

● జిల్లా ఎస్పీ శబరిష్



నవతెలంగాణ - ములుగు

ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజలతో సత్సంబంధాన్ని కలిగి ఉండి సమస్య లను పరిష్కరించాలనీ, ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు. ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవా రం నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నమోదైన కేసుల వివ రాలు పరిశీలించారు. మావోయిస్టు కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని చెప్పా రు. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో సూచిక బోర్డ్స్ రేడియం స్టిక్క ర్లు ఏర్పాటు చేయాలన్నారు. దొంగతనాలు ఆర్థిక నేరాలలో ఫిర్యా దుదారులకు న్యాయం జరిగేలా దర్యాప్తు ముమ్మరం చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, మహిళలపై జరిగే నేరాలలో త్వరగా విచారణ చేసి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాల న్నారు. ములుగు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్ర మంలో అదనపు ఎస్పీ సదానందం, ములుగు డీఎస్పీ రవీం దర్, సీఐలు శంకర్, రవీందర్, శ్రీనివాస్, అజయ్, రమేష్, కుమార్, ఎస్ఐలు వెంకటేశ్వర్ రావు, సతీష్, కమలాకర్, శ్రీకాంత్‌రెడ్డి, తాజుద్దీన్, సురేశ్, హరీష్ కృష్ణప్రసాద్, తిరు పతి, వెంకటేష్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

మల్లంపల్లిలో పీహెచ్‌సీ ఏర్పాటుకు స్థల పరిశీలన

● డీఎంహెచ్ఓ గోపాల్ రావు



నవతెలంగాణ -ములుగు

ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామంలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు కోసం స్థలంను డీఎంహెచ్ఓ గోపాల్‌రావు, రెవెన్యూ అధికారులు బుధవారం పరిశీలించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విజేందర్,గ్రామ కార్యదర్శి పోలు రాజు బృందంతో కలిసి మల్లంపల్లి గ్రామాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. సర్వే నంబర్ 1896లో 10 గుంటల భూమిని గుర్తించారు. ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి రూ.3కోట్ల అంచనాతో రాష్ట్ర అధికారులకు ప్రతిపాదనలు పంపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంఎల్‌హెచ్‌పీ శ్రవణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మల్లంపల్లి కేంద్రాన్ని సందర్శించి రికార్డులను, మందుల నిల్వలు పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌కు వచ్చే రోగులను, ఆప్యాయతతో పలకరించి, సేవలందించాలని అన్నారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో లక్ష్యాలను 100 శాతం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఏంఎల్‌హెచ్‌పి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నేషనల్ క్వాలిటీ ఇన్సూరెన్స్ స్కీం కింద మేడారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంపిక

● ములుగు డిప్యూటీ డీఎంహెచ్ఓ విపిన్



నవతెలంగాణ -తాడ్వాయి

నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్కీం కింద మండలంలోని మేడారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంపికైనట్టు ములుగు డిప్యూటీ డీఎంహెచ్ఓ విపిన్ తెలిపారు. బుధవారం తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రణధీర్, వైద్య బృందంతో కలిసి ఆరోగ్య మందిర్‌ను సందర్శించి పరిశీలించారు. చేయా ల్సిన పనులపై సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రణధీరతో సమీ క్షా నిర్వహించారు. మందుల నిల్వలను, రికార్డులను పరిశీలించారు. అసంక్రమిత వ్యాధుల పరీక్షలు చేపట్టి మందులు అందించాలని ఆశాలకు, సిబ్బందికి సూచించారు. టీకాల కార్యక్రమాన్ని, లబ్ధిదారుల జాబితాను, వ్యాక్సిన్ వివిఎం రికార్డులను జిల్లా పిల్లల ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి రణధీర్ పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్‌రావు, డాక్టర్ శ్యామ్, డిస్టిక్ క్వాలిటీ ఆక్సిడెంట్ మేనేజర్ శరత్, హెల్త్ సూపర్వైజర్ సరస్వతి, ఆరోగ్య కార్యకర్త చేల తిరుపతయ్య, రాజ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి బాధితులను గుర్తించాలి

డీఎంహెచ్ఓ సీహెచ్ మధుసూదన్



నవతెలంగాణ-భూపాలపల్లి

క్షయ వ్యాధి నియంత్రణ చర్యల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాష్ట్ర స్థాయిలో 32వ స్థానంలో ఉన్నదని దీనిని ఇంప్రూవ్ చేయాలని, క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి పరీక్షలు చేయాలని జిల్లా వైద్యాధికారి మధుసూదన్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. మొగుళ్ళపల్లి అంబటిపల్లి, భూపాలపల్లి, వెలిశాల, ఒడితలలో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి పరీక్షలు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన టా ర్గెట్ సాధించాలని తెలిపారు. వ్యాధి నిర్ధారణలో స్పూటం పరీక్ష ముఖ్యమని స్పూటం సేకరణలో క్వాలిటీ అండ్ క్వాంటిటీ మెయింటైన్ చేయాలని స్పష్టం చేశారు. డిసెంబర్ 2వ తేదీ నుండి లెప్రసీ ప్రోగ్రాం ప్రారంభం అవుతుందని, లక్షణాలు వ్యక్తులను గుర్తించి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్, డెమో శ్రీదేవి, ఏపీఎంఓ, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు, ఎస్‌టిఎస్‌లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థి బి శ్రీధర్



నవతెలంగాణ-చిట్యాల

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు చిట్యాల మండల కేంద్ర ఉన్నత పాఠ శాలలో 7వ తరగతి విద్యార్థి బానోతు శ్రీధర్ ఎంపికైనట్లు మండల విద్యాధి కారి కొడెపాక రఘుపతి బుధవారం తెలిపారు. జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 100, 400, 600 మీటర్ల పరుగులో లాంగ్‌జంప్ జావలిన్ త్రో విభాగాలలో ప్రథమ స్థానం సాధించినట్లు తెలి పారు. డిసెంబర్ 1న మంచిర్యాలలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పో టీలకు ఎంపికయ్యాడని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి తెలిపారు. శ్రీధర్‌కు పాఠశాల తరపున స్పోర్ట్స్ షూస్ అందజేశారు. శ్రీధర్ ఐదు విభాగాలలో ప్రథమ స్థానం సాధించినందుకు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి అభినందించారు. ఉపాధ్యాయులు కూచనపల్లి శ్రీనివాస్, బొమ్మ రాజమౌళి, సరళ దేవి, నీలిమ రెడ్డి, బుర్ర సదయ్య మోరిశెట్టి సుజాత, రామనారాయణ, విజయలక్ష్మి, మురారి, కల్పన ఉస్మానాలి, శంకర్, మౌనిక, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి కాంప్లెక్స్ సీఆర్‌పి ఏ రాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి కృతజ్ఞతలు : చల్లా రమేష్‌రెడ్డి



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామ పంచాయతీ భవనానికి రూ.20 లక్షలు, అంగన్‌వాడీ బిల్డింగుకు రూ.8లక్షలు మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ సూరా రం గ్రామశాఖ అధ్యక్షులు చల్లా రమేష్ రెడ్డి మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మరమ్మత్తు పనులను ఎంపీడీఓ పరిశీలన



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ స్తంబాల మరమ్మతులో భాగంగా గ్రామంలోని ప్రధాన నల్లాల పైపులైన్ పగిలి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. బుధవారం పంచాయతీ కార్యదర్శి హరి చంద్రారెడ్డి ఆధ్వ ర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది చేపడుతున్న మరమ్మతు పనులను ఎంపీడీవో భాస్కర్ పరిశీలించారు. గ్రామంలో నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పైప్ లైన్ లను సిబ్బంది తరచూ పరిశీలిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పొన్నం రఘు, రమేష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన యువకుడు గుండు స్వామి(45) పురుగుల మందు తాగి బుధవారం ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే... పరకాల పులిగిల్ల గ్రామానికి చెందిన మహిళతో వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలు ఉన్నారు.. కొన్ని కారణాల వల్ల పదేండ్ల నుండి వారు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో స్వామి భార్య వరంగల్ లోని మహిళా పోలీస్ స్టేషన్‌లో స్వామిపై కేసు నమోదు చేసింది. దీంతో స్వామి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతూ జైలుకు కూడా పోయి వచ్చాడు. ఈ క్రమంలో మన స్థాపానికి గురైన స్వామి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకోగా కుటుంబ సభ్యులు గమనించి ములుగు సామాజిక ఆస్పత్రికి తరలించారు ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్టు సమాచారం.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-చిట్యాల

సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని జూకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి గాని కృష్ణ సూచించారు. బుధవారం ఒడితల పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ లింగంపల్లి రాకేష్, హెల్త్ ఎడ్యుకేటర్ రేష్మ, సంజీవరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. విద్యార్థులకు రక్తహీనత, అంటు వ్యాధులు, శీతాకాలం వచ్చే వ్యాధులు, విద్యార్థుల్లో శారీరకంగా మానసికంగా వచ్చే మార్పులపై, అవగాహన కల్పించారు. డెంగ్యూ, పోషకాహారం, గాలి ద్వారా నీటి ద్వారా సంక్రమించే వ్యాధులపై వివరించారు. విద్యార్థులందరికీ ఉచితంగా హిమోగ్లోబిన్ పరీక్ష రెండు రోజుల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, ఉమాదేవి, రంజిత్ కుమార్, స్వరూప,రవీందర్ యో గానందచారి, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, ఆఫీస్ సబార్డినేట్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'అధికారులందరూ ఐకమత్యంగా ఉండాలి'

నవతెలంగాణ- ములుగు

అధికారులందరూ ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలని రాష్ట్ర గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఏ జగన్మోహన్రావు తెలిపారు. జడ్పీ హాల్‌లో బుధవారం గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు, సీఈవో, ఇంచార్జ్ డిఆర్డిఓ, మట్టపల్లి సంపత్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ జగన్‌మోహన్‌రావు హాజరై భవిష్యత్ కార్యాచరణపై చర్చించి మాట్లాడారు. నిర్మల్ జిల్లా దిలావపూర్ దగ్గర ఆర్డిఓ రత్న కళ్యాణిపై జరిగిన దాడిని ఖండించారు. కోల రాజేష్‌కుమార్, సెక్రెటరీ జీవన్‌కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు డాక్టర్ కెమసారం కొమురయ్య, సంతోష్, బి శ్రీనివాస్, శైలజ, రహీం, జి రాజ్ కుమార్, యశ్వంత్, దుర్గారావు, జే రంజిత్, శంకర్ రావు, బాలయ్య, నరసింహ, సారంగ పాణి, రాజేశ్వర్, శిరీష, నరసింహ, విద్యాసాగర్, మాధవి శీతల్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

డిసిపిఓ వెంకటస్వామి, జీసిడిఓ శైలజ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బాల్య వివాహాలు చేయడం నేరమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాలల పరిరక్షణ అధికారి వెంకటస్వామి, గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి శైలజాలు అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ స్వచ్ఛంధ సంస్థ, జిల్లా బాలల పరిరక్షణశాఖ ఆధ్వర్యంలో ర్యాలీ, ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వ హించి బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. జిల్లాను బాల్యవివాహ రహితంగా జిల్లాగా తీర్చిదిద్దాలని తీర్మానించారు. అనంతరం సహాయ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి వంగ రాజకమల్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలనకు ప్రజాప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు. సఖీ కేంద్రం నిర్వాహకురాలు గాయత్రి, ఆయా విభాగాల సిబ్బంది తమిశెట్టి స్వప్న, సామల శ్రీలత, కోమల, అశోక్, ఆలూరి సరిత, తిరుపతి శాస్త్రాల, కెఎస్‌సిఎఫ్ సహాయ ఎన్జీవో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాల్యాన్ని చిధిమేస్తున్న బాల్య వివాహాలు

గోవిందరావుపేట : బాలల అమూల్యమైన బాల్యాన్ని బాల్య వివాహం చిధిమేస్తుందని జిల్లా బాలల సంరక్షణ అధికారి జె ఓంకార్ అన్నారు. బుధవారం మండలంలోని చల్వాయి గ్రామం కసూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ములుగు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డీఎల్ఎస్ ఏ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, ఓంకార్ హాజరై మాట్లాడారు. బాల్య వివాహాల గురించి బాలలపైన జరుగుతున్న లైంగిక నేరాలకు సంబంధించి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్యలు ఎదురైతే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098కి కాల్ చేయాలని తెలిపారు. పాఠశాల ఎస్ఓ వెంకటలక్ష్మి , టీచర్స్, సోషల్ వర్కర్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు ప్రమాదకరం : డాక్టర్ యమున

మంగపేట :బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యానికి ప్రమాదకరమని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు చిన్నపాక యమున అన్నారు. బుధవారం చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాల్యవివాహాలపై ముక్త భారత్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. పిహెచ్ఎన్ శైలజ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యవివాహాలు బాలికల అభివృద్ధికి నిరోధకాలు

ఏటూరునాగారం ఐటీడీపీ : బాల్యవివాహాలు బాలికల అభివృద్ధికి నిరోధకాలు అని జిసిడివో రమాదేవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలల పరిరక్షణ అధికారి హరికృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రమాదేవి హాజరై మాట్లాడారు. బాలికలు వారి హక్కులపై అవగాహన ఉండాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సమాజానికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం జిల్లాలో బాల్యవివాహాలు తగ్గించడంలో కృషి చేస్తున్నందుకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బందిని అభినందించారు. అనంతరం బాలల పరిరక్షణ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ.. బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూళనపై ప్రతిజ్ఞ చేయించారు. కేజీబీవీ ఏటూరునాగారం ప్రత్యేక అధికారి అరుణ, డీసీపీయూ సోషల్ వర్కర్, సుమన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్లు గీత సొసైటీలను పునరుద్ధరించాలి : కల్లుగీత కార్మిక సంఘం



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఏజెన్సీ పేరుతో రద్దయిన కల్లుగీత సొసైటీలను ప్రభుత్వం పునరుద్దరించాలని కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పస్రా రాంపూర్ తాళ్ల మండవలో సంఘం సమావేశం జక్కు రాజు గౌడ్ అధ్యక్షతన జరిగింది. బుర్ర శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ డిసెంబర్ 3న జరిగే కల్లుగీత కార్మిక జిల్లా సదస్సును గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనే జయప్రదం చేయాలని సదస్సు కర పత్రం ఆవిష్కరించారు. జిల్లా సదస్సుకు ప్రతి మండలం నుండి ప్రతి గ్రామ సొసైటీల నుండి గీత కార్మికులు అందరూ తరలిరావాలన్నారు. ములుగు జిల్లాలో గౌడ కులస్తులందరికీ వృత్తి ప్రోత్సాహంలో భాగంగా ప్రభుత్వం టూ వీలర్ బైకులు ఇవ్వాలని, ప్రతి ఒక్క గీతా కార్మికునికి సేఫ్టీ మోకులు ఇవ్వాలని కోరారు. ప్రతి సొసైటీకి 560 జీవో ప్రకారం 5 ఎకరాల భూమి ఇవ్వాలని, ములుగు జిల్లా కేంద్రంలో నీర ప్రాజెక్టు ఏర్పాటు చేసి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలని అన్నారు. చట్ట వ్యతిరేకంగా తాటిచెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. వృత్తి పింఛన్ రూ.2000 నుండి రూ.5000కు పెంచాలని కోరారు. వృత్తిరీత్యా ప్రమాదాల బారిన పడిన బాధి త కుటుంబాలకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్నారు. మద్యం షాపుల్లో 15 శాతం రిజర్వేషన్లు 50 శాతానికి పెంచి సొసైటీలకే ప్రాతినిధ్యం ఇవ్వాలని అన్నారు. గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం బెల్ట్ షాపులు నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పూజారి నరసయ్యగౌడ్, బుర్ర వేణుగౌడ్, బిక్షపతిగౌడ్, వేణుగౌడ్, సారంగంగౌడ్, శోభన్‌గౌడ్, కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి

రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించేందుకు ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలను ఆదేశించారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం లోని కొనంపేట, మీనాజీపేట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, సమయానికి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకు పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, ఏఈఓ ప్రవళిక,వ్యవసాయ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నూతన డీఈవో

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన డీఈవో రమేష్ బుధవారం కలెక్టర్ రిజ్వానాబాషా షేక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తన సిబ్బందితో కలిసి కలెక్టర్ చాంబర్ కు వెళ్లిన ఆయన కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గౌసియా బేగం, ఇతర కార్యాలయ సిబ్బంది ఉన్నారు. ఈ సందర్భంగా నూతన డిఇఓ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలమేరకు పనిచేస్తానని, పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

రైతు పండుగ - తెలంగాణ పండుగ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ ప్రభుత్వం నవంబర్ 30న మహబూబ్‌నగర్‌లో రైతు పండుగ మన పండుగ, తెలంగాణ పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని, ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయమంత్రి ఇతర క్యాబినెట్ మంత్రులు పాల్గొంటారని ఈ కార్యక్రమం జిల్లాలోని రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం అవుతుందని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో 150 స్టాల్స్ ఏర్పాటు చేస్తారని, వ్యవసాయ పరికరాలు, సౌర పంపులు, స్థానిక సాంకేతికతలు, పురుగుమందులు, వ్యవసాయ పరికరాలుప్రదర్శన ఉంటా యని అలాగే వ్యవసాయ డ్రోన్ల ప్రదర్శన, ఆవిష్కరణాత్మక వ్యవసాయ పరికరా లు, తేనెటీగలు, పట్టుపురుగుల పెంపకం గురించి ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేస్తార న్నారు. వ్యవసాయం కాకుండా 25 ఇతర విభాగాలకు చెందిన స్టాల్స్,ఔషధ మొక్కలు, సుగంధ మొక్కలు, వివిధ రకాల కూరగాయలు, పుష్పాలు, విత్తనాలు, విలువ జోడించబడిన ఉత్పత్తులతో స్టాల్స్‌కూడా ఉంటాయన్నారు. ఈ స్టాల్స్‌లో మష్రూమ్‌ల పెంపకం, చేపల పెంపకం ఇతర వ్యవసాయ, మత్స్య సంపద సంబంధిత అంశాలపై ప్రదర్శనలు ఉంటాయన్నారు.

మన జిల్లాలో సన్న ధాన్యాన్నీ కొనుగోలు చేసి బోనస్ రూపంలో 1044 మంది రైతులకు 2.16 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో నగదు జమ చేశామన్నారు. జిల్లాలో 54458 మంది రైతులకు రూ. 469.32 కోట్ల విలువైన పంట రుణమాఫీ ప్రయోజనం లభించిందన్నారు

నేడు గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా రాంబాబు ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా నేడు మారుజోడు రాంబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. గురువారం ఉదయం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో ఉదయం 11గంటలకు జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా మారుజోడు రాంబాబు పదవి బాధ్యతలుచేపట్టనున్నారు.జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్‌గా పదవీ బాధ్యతల స్వీకారోత్సవానికి జిల్లా అధికారులు, జిల్లాలోని ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొనాలని రాంబాబు కోరారు.

దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-లింగాలఘణపురం

ఈనెల 29న జరిగే దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి పిలుపు ఇచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ.రాజయ్య ఆదేశానుసారం బుధవారం మండల ముఖ్య నాయకుల సమావేశం మండల కో-ఆర్డినేటర్ గండి యాదగిరి అధ్యక్షతన నిర్వహించగా మాజీ ఎంపిపి చిట్లజయశ్రీ ఉపేందర్రెడ్డి హాజరై దీక్ష దివాస్ విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో లింగాల సింధు రెడ్డి, బీసీ కో-ఆర్డినేటర్ ఎదునూరి వీరన్న, బైరు యాకన్న, చౌదర్పల్లి పూర్ణచందర్, కద్దూరి సోమిరెడ్డి, ఉడుగుల భాగ్యలక్ష్మి ఎర్ర కుమార్, కిమిడి యాదగిరి, కేమిడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు గిరిజన విద్యార్థినీల ఎంపిక



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్రస్థాయి టెన్నిస్, వాలీబాల్ పోటీలకు మండలంలోని గూడూరు గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినిలు ఎంపికయ్యారని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్ తెలిపారు. బుధవారం ప్రిన్సిపాల్ రేణుక రాథోడ్, పీఈటి మాచర్ల సుస్మిత లు మాట్లాడుతూ ఈనెల 24న జనగామలోని ధర్మకంచెలో జిల్లా సెక్రెటరీ మోహన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి టెన్నిస్, వారియబాల్ పోటీలను నిర్వహించారని తెలిపారు. ఈనెల 26న జనగణమ ధర్మకంచ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో గూడూరు గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినిలు నవీన, నికిత, వెన్నెల, ఆరాధ్య, లక్ష్మీ ప్రసన్న, సాత్విక, ఐశ్వర్య, శివాని, వనిత లు ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈనెల 30న హైదరాబాదులో గలతిరుమలగిరిలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారని తెలిపారు.రాష్ట్రస్థాయిలో ప్రతిభకనబరిచి జాతీయస్థాయికి ఎదగాలని ఆకాం క్షించారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థినీలను అభినందించారు.

నర్సాయపల్లెకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి స్వగ్రామమైన నర్సాయపల్లెకు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. నర్సాయపల్లె గ్రామంలో ఈరోజు రేణుకఎల్లమ్మ పండుగనిర్వహిస్తున్నందున ప్రతాప్‌రెడ్డి ఆహ్వానం మేరకు పార్టీ శ్రేణులు వెళ్లాయి. మార్కెట్ కమి టీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ మెరుగు బాలరాజ్ గౌడ్, మాజీ సర్పంచ్ భైరగోని చంద్రం గౌడ్, చిర్రాహనుమంత రెడ్డి, వేముల మల్లేశం, దూడల సిద్ధయ్య గౌడ్ తదితరులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి స్వగహంలో నిర్వహించిన పండుగలో పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండలంలోని కూనూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ గ్రామ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ ని జిల్లా కార్యదర్శి ఇల్లందుల సంపత్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు యాటల ఏలియా, ఉపాధ్యక్షులు ఇల్లందుల రఘు, చిన్ని ,ప్రధాన కార్యదర్శి వడ్డపల్లి కుమార్, కార్యదర్శి ఇల్లందుల శ్రీమాన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడినటు వంటి గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఇల్లందుల రాజు, ఉపాధ్యక్షులు దాట్ల వేణు, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల అజయ్, కార్యదర్శి దాట్ల బాబు, ఇల్లందుల రవి, ఎర్రోళ్ల, సలహా సభ్యుడు ఇల్లందులరవి, సలహాదారులు జిల్లా కార్యదర్శి ఇల్లందుల సంపత్ మాదిగ, మండల నాయకులు ఇల్లందుల రాంబాబుమాదిగ, దాట్ల కుమార్ మాదిగ, దాట్ల శోభన్ మాదిగలు ఎన్నికయ్యారు.

మొబైల్ అప్లికేషన్‌పై ప్రగతిశీల రైతులకు శిక్షణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ హైదరాబాద్ ద్వారా బుధవారం జిల్లాలోని ప్రగతిశీల రైతులకు ఎన్ పిఎస్ఎస్ మొబైల్ అప్లికేషన్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఎన్ పి ఎస్ ఎస్ మొబైల్ అప్లికేషన్ ఉపయోగాలు, తెగుళ్ల నిర్వహణలో దాని ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఎంపిఎస్ ఎస్యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ఈయాప్‌ని ఉపయోగించడం ద్వారా రైతులు ఎలాంటి ఆలస్యం లేకుండా తెగులును సులభంగా గుర్తించవచ్చు, తక్షణ నియంత్రణ చర్యలను అనుసరించవచ్చు. ఇది పురుగుమందుల ఖర్చులు తగ్గిస్తుంది. తెగులును సకాలంలో నిర్ధారిస్తుంది. ఇది తెగులును సమర్థవంతంగా పర్యవేక్షించడానికి కూడా ఉపయోగపడుతుంది రైతులు ఈ యాప్ ద్వారా తక్షణమే సలహాలను పొందుతారు. ఈ మొబైల్ అప్లికేషన్ లైవ్ డిమాంస్ట్రేషన్ కోసం క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావునాయక్, హైదరాబాద్ నుంచీ సునీత, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్‌లు వెంకటరెడ్డి, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు బి.బసవన్నెప్ప, శ్వేత సూర్వార్, సిఐపిఎంసి, ఎంఏఓలు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం





- మాతా,శిశు ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వం వైద్యానికి పెద్దపీటవేసి ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చంపక్ హిల్స్‌వద్ద గల మాతా, శిశు ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ బ్లాక్ ను పరిశీలించి ఓపీసేవలను మరింతగా పెంచాలన్నారు. ఓపీ, స్కానింగ్ వివరాల రిజిస్టర్లను తనిఖీచేసి, గర్భిణీలను పరీక్షించాక ఆ వివరాలను అబ్జర్వేషన్ రిజిస్టర్లలో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అన్నిరిజిస్టర్లను సరైన విధంగా నిర్వహించాలని, సరైన టెస్టులు, చికిత్స,మందులు సమయానుగుణంగా ఇవ్వాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు, నర్సులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఆసుపత్రుల్లో సరిపడా అన్ని వసతులు, వైద్య పరికరాలు, ఔషధ నిల్వలు ఉండేలా సరిచూసుకోవాలన్నారు. అలాగే ప్రసూతి వార్డును, నవజాత శిశు కేంద్రాన్ని, పిల్లల వార్డును సందర్శించి, సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. అదే విధంగా ప్రసూతి వార్డ్ లో డెలివరీ అయిన పేషెంట్ లను ఆసుపత్రి లో అందిస్తున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ మేరకు వైద్యశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? ఆహారం ఎలాఉంది? ఔషధాలు సక్రమంగా అందిస్తు న్నారా? పిల్లల వార్డులో సరిపడా బెడ్లుఉన్నాయా? నవజాత శిశు కేంద్రంలో వైద్యం ఎలా ఉంది? అని అడిగారు. ఈ క్రమంలో వారు స్పందిస్తూ ముందుగా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లామని, అక్కడ తగ్గకపోతే ఇక్కడకు వచ్చామని, ఈ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు బాగున్నాయనివైద్యులు, సిబ్బంది చక్కగా చూస్తున్నారని, సమయానికి తగ్గట్లుగా ఆహారం, మందులు అందిస్తున్నారని తెలిపారు. అలాగే ఎంతో ఖరీదు గల వైద్యం ఇక్కడ అందుతుందని పేషెంట్లు కలెక్టర్‌కు వివరించారు. చివరగా క్యాంటీన్ ను తనిఖీ చేసి, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నాణ్యమైన, శుచికరమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకి తెలిపారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరింటెండెంట్ మధుసూదన్, సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీరందించడంలో పాలకులు విఫలం







- మంచినీటి వ్యాపారాన్ని అరికట్టాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి
- చీటకోడూరు వాటర్ ఫిల్టర్ బెడ్ రూమ్ పరిశీలించిన సీపీఐ(ఎం) నాయకుల బృందం

నవతెలంగాణ-జనగామ

జనగామ పట్టణ ప్రజలకు మంచినీళ్లు అందించడంలో మున్సిపల్ పాలకవర్గంపూర్తిగా విఫలమయిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు. జనగామ పట్టణ సమీపంలోని చీటకోడూర్ రిజర్వాయర్ దగ్గరున్న ఫిల్టర్‌బెడ్‌ను బుధవారం సీపీఐ(ఎం) జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా మోకు కనకారెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలో సుమారుగా లక్ష జనాభా ఉందని వీరికి మున్సిపల్ యంత్రాంగం మంచినీరు అందించడంలో వైఫల్యం చెందిందని మున్సిపల్ కమిషనర్, చైర్‌పర్సన్ పాలకమండలి కారణమన్నారు. కోట్ల రూపాయలతో ఫిల్టర్‌బెడ్‌ను ఏర్పాటు చేస్తే దాని యంత్రాలు తుప్పుపట్టి ఊడిపోతున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు క్లోరినైజేషన్ చేసే ప్రదేశంలో ఒక్క మిషన్ కూడా చక్కగా పనిచేయటం లేదని, తుప్పు పట్టిపోయాయన్నారు. ల్యాబ్ ద్వారా శుభ్రమైనటువంటి నీరు ప్రతీ గంటకు ఒకసారి పరీక్షించి చేసి నివేదిక అందించాలని కానీ ల్యాబ్ మొత్తం లేకుండా పోయిందన్నారు. సుమారు లక్షల లీటర్లల్లో ప్యూరిఫైడ్ అయ్యేటువంటి వాటర్ వద్ద ల్యాబ్ లేకపోవడం దుర్మార్గమన్నారు. ఫిల్టర్ బెడ్ వద్ద టెస్టింగ్ ల్యాబ్ తో పాటు టిడిఎస్ మిషిన్ ఉండాలన్నారు. అత్యంత ప్రామాణికమైనటువంటిది ఫిల్టర్ బెడ్లు టిడిఎస్ ద్వారానే అందులో ఎన్ని రసాయనాలు కలుస్తా ఉన్నాయి, ఎంత కాపర్‌ఉంది, ఎంత ఫాస్పరస్ ఉన్నాయి, ఎన్నిమినరల్స్ ఉన్నాయి అని చెప్పేటువంటి యంత్రం లేకుండా పోయిందన్నారు.

పూర్తిస్థాయిలో ఫిల్టర్ కాకుండా జనగామ పట్టణ ప్రజలకు మంచినీరు సరఫరా చేస్తున్నారని మండిపడ్డారు. దీంతో జనగామ పట్టణంలో పుట్టగొడుగుల్లాగా ప్రైవేట్ వాటర్ ప్లాంట్‌లు పుట్టుకువస్తున్నాయన్నారు. ఈ వాటర్ ప్లాంట్లలో కనీస నాణ్యతను పాటించడం లేదన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని ప్రైవేటు వాటర్‌ప్లాంట్లపై ఆధారపడి నేడు ప్రజలు ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు కనీసం తాగునీరు అందించే బాధ్యత పాలకులకు లేదా అని ఆయన ప్రశ్నించారు. రానున్న రోజుల్లో శుద్ధమైనటువంటి మంచినీరు జనగామ పట్టణ ప్రజలకు అందించకపోతే ఈ విషయాలన్నీ ప్రజల ముందు పెట్టి మున్సిపాలిటీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిదిగోపి, జనగామ పట్టణ కార్యదర్శి జోగుప్రకాష్, సభ్యులు ఎండి.అజారుద్దీన్, కళ్యాణం లింగం, బాల్నే వెంకట మల్లయ్య, పందిళ్ళ కళ్యాణి,పల్లెర్ల లలిత, పాముకుంట్ల చందు, శాఖ కార్యదర్శులు బూడిది అంజమ్మ, ఆడెపు రామ్, మల్లయ్య, గంగరబోయిన మల్లేష్ రాజ్, ధరావత్ మహేందర్, సిద్ధిరాల ఉపేందర్, మున్నీర్, డివైఎఫ్ఐ నాయకులు కుతుకునూరి కనకాచారి, నాయకులు మాదాసి సుధాకర్ పాల్గొన్నారు.

పదవ తరగతి ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలి







నవతెలంగాణ-జనగామ

ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు పట్టుదలతో చదివి 10/10 జీపీఏ సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విద్యార్థులకు సూచించారు. బుధవారం జనగామ మండలంలోని చౌడారం గ్రామ పంచాయతీలోని కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పర్యవేక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ..విద్యార్థులతో మాట్లాడారు. భోజనం ఎలా ఉంది? మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో మౌలిక వసతుల గురించి కూడా అడిగారు. అనంతరం పదవ తరగతి క్లాస్ రూమ్ కి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. ఏ,బీ,సీ క్యాటగిరీ ప్రకారంగా ఉన్న విద్యార్థుల వివరాలను టీచర్ల ను అడిగి తెలుసుకున్నారు. అభ్యాస దీపికను అనుసరిస్తున్నారా? ప్రతి రోజూ ఉదయం ఎన్ని గంటలకు లేస్తున్నారు? మీ దినచర్య ఏంటి? ఎంత మంది మీలో 10/10 జీపీఏ సాధిస్తారు ? అని అడిగారు. ఈ క్రమంలో విద్యార్థులు స్పందిస్తూ.. మేము అందరం బాగా చదువుతున్నామని, అభ్యాస దీపికను అనుసరిస్తున్నామని కలెక్టర్కు బదులిచ్చారు. అలాగే ప్రతి రోజూ ఉదయం 5 గంటలకు నిద్ర లేచి చదువుకుంటున్నామని, మేము అందరం 10/10 జీపీఏ సాధిస్తామని ఎంతో నమ్మకంగా వారు కలెక్టర్ కు వివరించారు. సిలబస్ ను సకాలంలో పూర్తిచేయాలని, ప్రత్యేక తరగతులను నిర్వహించాలని, పదవ తరగతిలో ఈసారి వంద శాతం ఫలితాలు సాధించే విధంగా కషి చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా 10/10 జీపీఏ సాధించే విధంగా పట్టుదలతో చదవాలన్నారు. విద్యార్థులందరికీ కలెక్టర్ ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట జిసిడిఓ గౌసియా బేగం, తహసీల్దార్ వెంకన్న, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలయేసు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మబిక్షం



నవతెలంగాణ-జనగామ

నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న జిల్లాలోని దేవరుప్పుల మండలం బాలయేసు స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం డిమాండ్ చేశారు ఈమేరకు బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులు స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టరేట్ ఏవో మన్సూర్‌కి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ బిక్షం మాట్లాడుతూ విద్యార్థుల వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యం పై క్రిమినల్ కేసుల నమోదు చేయాలన్నారు. ఎలాంటి శిక్షణలేనివారిని బస్సుడ్రైవర్‌గా నియమిస్తున్నారన్నారు. గత కొద్ది రోజుల క్రితం కొడకండ్ల మండలం రాతిరం తండా గ్రామానికి చెందిన ఒక్కచిన్నబాబు బస్సు కిందా పడి చనిపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ ఘటనకు కారణం స్కూల్ బస్సులకి అటెండెంట్ లేకపోవడం, శిక్షణ లేని డ్రైవర్లే కారణమా అన్నారు. అనుమతికి మించి విద్యార్థులను బస్సుల లో పాఠశాలకి తీసుకెళ్తున్నారన్నారు. బస్సు డ్రైవర్ లకి రోజు వారి వేతనం చెల్లించడం కూడా శ్రమ దోపిడీ చేస్తున్నారని అన్నారు. బాలయేసు ఇంగ్లిష్ మీడియం స్కూల్ సరైన ప్రమాణాలు పాటించలేదని పాఠశాల బస్సులను సిజ్ చేయాలన్నారు.

పాఠశాల గోడలు శిథిలావస్థలో ఉన్నాయని, కనీసం ప్లాష్టింగ్ కూడా వేయలేదని ఆ గోడలుకూలి విద్యార్థులకి ఏదైనా ప్రమాదం జరిగే పరిస్థితి ఉందన్నారు. నిబంధనలు పాటించని పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలోవిద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దాసగాని సుమా, జిల్లా సహాయ కార్యదర్శియాకన్నరాథోడ్, జిల్లా నాయకులు సౌజన్య ఆర్య శ్రీనాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

బాలల పరిరక్షణ విభాగం, స్కోప్ ఎన్జీవో ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయంలో బాల్య వివాహ రహిత భారత్ క్యాంపెయినింగ్ లో భాగంగా బాల్‌వివాహ్ విముక్త్ భారత్ పోస్టర్లను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే బాలబాలికలకు వివాహం చేయడం వల్ల వారి భవిష్యత్‌కు ఆటంకం కలుగుతుందని, బాల్య వివాహాల నిర్మూలనపై ప్రతిఒక్కరికి అవగాహన కల్పించాలని, అందుకు తగినప్రణాళికలు రూపొందించుకొని జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాల్లో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. బాల్య వివాహ నిర్మూలన జిల్లాగామార్చాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బాల్య వివాహాలపై ఫిర్యాదు చేయడానికి చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098లో సంప్రదించాలని కోరారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచు తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, సిడబ్ల్యూసీ చైర్మన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎల్.రవికాంత్, పీఓఐసీ స్వప్నారాణి, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ రవి కుమార్, స్కోప్ ఎన్జీవో కో-ఆర్డినేటర్ మనోజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

జిల్లాలో ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ యార్డును జిల్లా కలెక్టర్ సందర్శించి, ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మార్కెట్‌లో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి, ఎక్కువ రోజులు రైతులు వేచిచూడకుండా తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కాంటా పూర్తిచేసి ఓపిఎంఎస్ లో నమోదు చేయాలన్నారు. ఇప్పటి వరకు ఈ కేంద్రం ద్వారా జరిగిన కొనుగోళ్ల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయమార్కెట్ కమిటీ జనగామవద్ద ఐకేపి ఆధ్వర్యంలో 11608 క్వింటాలు దొడ్డు రకం ధాన్యాన్ని 176 మంది రైతుల నుండి కొనుగోలు చేసి మిల్లుకు పంపడం జరిగిందని, 1069.60 క్వింటాలు సన్నధాన్యం 22 మంది రైతుల నుండి కొనుగోలు చేసి మిల్లు పంపినట్లు కొనుగోలు కేంద్రము నిర్వాహకులు తెలిపారు. అలాగే రైతులందరికి సకాలంలో డబ్బులు కూడా చెల్లించడం జరిగిందని కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కలెక్టర్కు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసియస్ఓ సరస్వతి, డియం నరేందర్, డిటిసియస్ శ్రీనివాసు, ఐకేపి సిసి శ్రీనివాస్, దేవేంద్ర, అనిత తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి గ్రామానికి చెందిన గాయల బచ్చమ్మ ఇటీవలే మృతి చెందడంతో బుధవారం కాంగ్రెస్ నాయకులు ఎడవెల్లి సోమల్లయ్య మృతురాలి కుటుంబానికి 50కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈసందర్భంగా సోమల్లయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డిల సేవా కార్యక్రమాల స్ఫూర్తితో నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సుభాష్, ఎడవెల్లి వెంక టేశ్వర్లు, ఎడవెల్లి సునీల్ మహాజన్, మామిం డ్ల యాకయ్య, సలేంద్ర సంపత్ యాదవ్,ప్రశాంత్, గాయల హరీష్, గాదేపాక శ్రీధర్, రామచందర్, నాగన్న, గాయలసాయికుమార్, ప్రేమ్‌జిత్,శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

రూ.10లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నిధులతో రూ.10లక్షలతో సీసీ రహదారి నిర్మాణ పనులను బుధవారం పంచాయతీరాజ్ శాఖ అధికారి ఏఈ రాంబాబు, వద్దిరాజు దేవేందర్ ప్రారంభించారు. దేవేందర్ మాట్లాడుతూ.. మౌలిక సదుపాయాలను అందిస్తూ దశలవారీగా ప్రణాళి కాబద్ధంగా మండలాన్ని అభివద్ధి ఎంపీ వద్దిరాజు చేస్తున్నారని, ఇందులో భాగంగా మండల కేంద్రంలో సీసీ రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బెతమల్ల చంద్రయ్య ప్రధాన కార్యదర్శి గందు నాగన్న, ఉమాగాని మల్లయ్య, సత్తూరి యాదగిరి, బొజ్జ, కొట్టం రామ్‌చరణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.5వేలు అందజేత



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని గంగా బజారులో నిరుపేద కుటుంబానికి చెందిన బట్టు రాందాస్ సతీమణి బట్టు రమ వారం రోజుల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతుందని సోషల్ మీడియాలో పోస్ట్ రావడంతో వెంటనే స్పందించిన బయ్యారం మిత్ర బృందం వ్యవస్థాపకులు తుడుం రాజేష్ ఆధ్వర్యంలో ఇల్లందు మార్కెట్ కమిటీ సెక్రటరీ ఇ. నరేష్ మానవతా దృక్పథంతో స్పందించి బుధవారం వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు తనవంతు బాధ్యతగా సహాయ సహకారాలు అందిస్తూ ఎంతో మందికి అండగా నిలుస్తున్నారని, అందులో భాగమే రమ కుటుంబానికి సాయం అందించినట్టు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది రంజిత్, మోహన్ రావు, మాదిగ, మిత్ర బందం వ్యవస్థాపకులు తుడుం రాజేష్, గంగా బజార్ వాసులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో పిఎసిఎస్,ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం కిషోర్‌రెడ్డిలతో కలిసి తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెన్నెం సోమిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల, వెంకటాచారి, సంధ్యారాణి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేజీకేఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలి

రాష్ట్ర కమిటీ సభ్యులు గుణగంటి మోహన్‌గౌడ్



నవతెలంగాణ-పెద్దవంగర

ఈ నెల 29న నిర్వహించే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గుణగంటి మోహన్‌గౌడ్ పిలుపునిచ్చారు. కేజీకేఎస్ జిల్లా సదస్సు పోస్టర్‌ను గీతకార్మికులతో కలిసి బుధవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. అనంతరం కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు అనపురం రవిగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లా సదస్సు 29న సిరోలు మండలంలోని చింతపల్లిలో జరుగుతుందని తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల కల్లుగీత కార్మిక సంఘం నాయకులు భారీ ఎత్తున తరలివచ్చి కేజీకేఎస్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల గీతా కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు తాండాల అయోధ్య, అనపురం మల్లయ్య, అనపురం అంజయ్య, బండి లక్ష్మయ్య, బండి మల్లేష్, ఎరుకలి యాకయ్య, మద్దెల వెంకన్న, అనపురం సోమేంద్రి, దీకొండ కమలాకర్, మద్దెల సోమయ్య, రాయిపల్లి యాకయ్య, మందపూరి ప్రవీణ్, సారయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 9న ప్రజాభవన్ ముట్టడి



నవతెలంగాణ-తొర్రూరు

గొల్ల కురుమల హక్కుల సాధనకై డిసెంబర్ 9న గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాన్ని గొల్ల కురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.యాకయ్య పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కమిటీ అధ్యక్షులు ఎద్దు ఐలయ్య ఆధ్వ ర్యంలో మండల తహసిల్దార్ జి శ్రీనివాస్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం గొల్ల కురుమలను మోసం చేస్తుందని, ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం నాయకులు చేను రామకష్ణ, సర్వి నాగరాజు, పెద్దబోయిన శ్రీను, కావటి అరవింద్, బి.మురళి పాల్గొన్నారు.

పీహెచ్‌సిని 30పడకల ఆసుపత్రిగా మార్చాలి

పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30పడకల ఆస్పత్రిగా మార్చి పేదలకు న్యాయం చేయాలని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్టు తెలిపారు. పివైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం పీహెచ్‌సిని సర్వే చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హాస్పటల్‌కు వస్తున్న జబ్బునబడ్డ ప్రజలకు కావలసిన టెస్టులు చేసే ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుఖాళీగా ఉందని, దానిని వెంటనే భర్తీ చేయాలని అన్నారు. హాస్పిటల్ క్లీనింగ్ కోసం స్కావెంజర్స్‌ను నియమించి హాస్పటల్ శుభ్రతను రోగుల ఆరోగ్యాలను కాపాడాలని అన్నారు. హాస్పిటల్‌కు వైద్యం కోసం వచ్చే పేషంట్లకి తాగటానికి మంచినీరు దొరకని దుస్థితి ఉందని ఆయన ఆరోపించారు.వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన ఈ సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఏఐపికేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పల్లెల పాపారావు, జిల్లా నాయకులు బూర్గుల మోష ఉన్నారు.

తొర్రూర్ మార్కెట్ చైర్మన్‌కు సన్మానం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తొర్రూర్ మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డిని మండలంలోని అరిపిరాల గ్రామ యూత్ కాంగ్రెస్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొర్రూర్ మార్కెట్ చైర్మన్‌గా నియమితులైన తిరుపతిరెడ్డి నియోజకవర్గంలోని రైతులకు అన్ని విధాల సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, కాంగ్రెస్ మండల నాయకులు రావుల కిషన్ రెడ్డి,హరిపిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్దల పరశురాం,తొర్రూర్ మండల అధ్యక్షులు వల్లపు యుగేందర్ ,గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు హైమద్‌పాషా, గద్దల వెంకటేష్,దాసరి ప్రవీణ్,రాహుల్, ప్రవీణ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

షుగర్ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

లయన్స్ క్లబ్ అధ్యక్షులు నవీన్‌కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

షుగర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని స్థానిక లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చిదురాల నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షుగర్ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరమని, అది రావటానికి గల కారణాలు, దానికి గల నివారణ ఉపాయాలు ప్రజలకు వివరించారు. ప్రతిరోజు తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ముఖ్య కూడలిలో ఈ డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించి తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని ప్రజలకు షుగర్ వ్యాధిపై అవగాహన కల్పించి, ప్రజలను చైతన్య పరచడానికి మా లయన్స్‌క్లబ్ ఆఫ్ తొర్రూర్ ఇలాంటి సేవ కార్యక్రమాలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లయన్ తమ్మి రమేష్, లయన్ ఏ వెంకటరెడ్డి, లయన్ సరెష్ పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి

సిడబ్ల్యూసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి



నవతెలంగాణ-తొర్రూరు

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డ్రగ్ రహిత సమాజ నిర్మాణంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. డ్రగ్‌కు, మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, డ్రగ్ రహిత సమాజం కోసం విద్యార్థులు తమవంతు కృషి చేయాలన్నారు. గంజాయి తదితర మత్తు పానీయాలు సేవించి విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని అన్నారు. నార్కోటిక్ డ్రగ్ వింగ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హనుమకొండ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకు మాత్రమే సమయాన్ని కేటాయించాలని, చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లాలని తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని, మత్తు పానీయాలు సేవించి అనారోగ్యం పాలు అవకూడదని, అసంఘటిత కార్య క్రమాలకు దూరంగా ఉండాలని అన్నారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన పోస్టర్లు ఆవిష్కరించారు.విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రామ్ ఆఫీసర్ నారాయణ, అధ్యాపకులు సువర్ణ, ఉప్పలయ్య, చారి,మల్లయ్య, శివరామకష్ణ, అనిత, అలీ రాజు, హనుమనాయక్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

48గంటల్లోగా బోనస్ పడేలా చర్యలు

జిల్లా వ్యవసాయాధికారి అధికారి విజయనిర్మల



నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల అన్నారు. బుధవారం మండలంలోని బావోజీ తండా పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏవో గుగులోత్ స్వామి నాయక్‌తో కలిసి సందర్శించారు. అక్కడి రైతులతో మాట్లాడి, కొనుగోలు కేంద్రాల్లోని సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకుని మద్దతు ధర పొందాలని తెలిపారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం సన్నవడ్లు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తుందని తెలిపారు. ధాన్యం విక్రయించిన 48 గంటల్లోగా బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేసేలా చూస్తున్నామని పేర్కొన్నారు.రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని ఆరబెట్టుకుని తీసుకు రావాలన్నారు. ఈ సందర్భంగా రైతులు వారి ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ కావడంతో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్, చిట్యాల క్లస్టర్ ఏఈఓ రాజు, రైతులు పాల్గొన్నారు.

గర్భిణులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

సబ్ యూనిట్ అధికారి వడ్డెబోయిన శ్రీనివాస్



నవతెలంగాణ-మహబూబాబాద్

గర్భిణులు రిజిస్ట్రేషన్ చేసుకుని మొదటి మోతాదు టీకాలు పొందాలని వైద్య ఆరోగ్యశాఖ సబ్ యూనిట్ అధికారి వడ్డేపోయిన శ్రీనివాస్ అన్నారు. శ్రీనివాస్ బుధవారం మహబూబాబాద్‌లోని కృష్ణకాలనీ సబ్ సెంటర్, ఇందిరానగర్ కాలనీ సెంటర్‌ను పర్యవేక్షించి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడారు. గర్భిణులు బ్యాలెన్స్ డైట్ తీసుకోవాలని, గర్భవతి అయినా దగ్గర నుండి ఆకుకూరలు, పాలు, పండ్లు తగు మోతాదులో తీసుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా వైద్యాధికారిని సంప్రదించి హెల్త్ చెకప్స్ చేయించుకోవాలన్నారు. తరువాత గవర్నమెంట్ మెటర్నటీ హాస్పిటల్ చెకప్స్ చేయించుకోవాలని, నార్మల్ డెలివరీ అయ్యేటట్లు ఎక్సర్ సైజులు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రవీందర్ డిపిఎమ్ఓ వాలియా పిడిఎంఓ నర్మద, ఏఎన్ఎం భవిత, అంగన్‌వాడీ టీచర్ మాధవి, ఆశ వర్కర్ మంగమ్మ, సరిత పాల్గొన్నారు.

ఆడపిల్లల లోటు.. సమాజానికి చేటు

జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్



నవతెలంగాణ-మహబూబాబాద్

స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్షత ఉండకూడదని, పురుషుడి కంటే స్త్రీ ఏ విషయంలోనూ తక్కువ కాదని జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ శ్రీ చైతన్య పారా మెడికల్ వొకేషనల్ కాలేజీహాల్‌లో పిసిపియన్‌డిటి చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో స్త్రీలు, పురుషులతో పోటీ పడుతున్నారని, అయినా మన సమాజంలో ఆడ శిశువులపట్ల అనాదరణ ఇంకా తగ్గలేదని, పుట్టబోయేది ఆడ శిశువని తెలియగానే కొన్ని సందర్భాలలో గర్భస్రావానికి కొన్ని కుటుంబాలు సిద్ధపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సహజంగానే స్త్రీలకి వ్యాధి నిరోధక శక్తి ఎక్కువ అన్నారు. చాలా దేశాలలో బాలికలు-స్త్రీల సంఖ్య బాలురు-పురుషుల సంఖ్య కన్నా ఎక్కువగా ఉందని అన్నారు. స్త్రీల అణచివేత కార్యక్రమాలు చేపడితే 'గర్భధారణ పూర్వ గర్భస్థ పిండ ప్రక్రియ (లింగ ఎంపిక నిషేధ) చట్టం 1994 రూపొందించి కఠిన చర్యలు తీసుకోబడుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో చైతన్య పారా మెడికల్ కళాశాల చైర్మన్ మొజెస్ జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు వెంకటేశ్వర్ రాజు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తిరుమలదాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామక్రిష్ణ, పాల్గొన్నారు.

గొల్ల కురుమలను విస్మరిస్తున్న కాంగ్రెస్

హామీలను వెంటనే నెరవేర్చాలి

జీఎంపీఎస్ మండల అధ్యక్షులు చిన్నాల కట్టమల్లు



నవతెలంగాణ-ఇనుగుర్తి

గొల్ల కురుమలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షులు చిన్నాల కట్టమల్లు అన్నారు. జిఎంపిఎస్ ఇనుగుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కార్యాలయంలో డీటీ ఆకుల రవికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం బుధవారం అందజేశారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న కట్టయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేస్తుందని, ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్‌లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని వాటికి బదులుగా రెండు లక్షల రూపాయలతో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు చిన్నాల కట్టయ్య, మండల నాయకులు బొబ్బల ముత్తయ్య, చిరబోయిన సతీష్, నర్రా ఉమేష్, నర్రా సుధాకర్, వర్దోలు అశోక్, కట్ల అనిల్, నామాల మహేష్ నర్ర రాజు, చిన్నాల పరశు రాములు, నాయిని శ్రీను, కొము రయ్య, వల్లముల రాజేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పదో తరగతి కీలకం

వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా కృషి

వందేమాతరం ఫౌండేషన్ రవీందర్



నవతెలంగాణ-పెద్దవంగర

విద్యార్థుల జీవితంలో పదో తరగతి ఎంతో కీలకమని వందేమాతరం ఫౌండేషన్ రవీందర్ అన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎంఈవో బుధారపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల లోపల, బయటి ప్రపంచంలో సైతం ఇతరులతో మెలిగేటప్పుడు సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయులతో పాటుగా తల్లి దండ్రుల పాత్ర కూడా కీలకమే అన్నారు. ఎంఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ఐదుగురు విద్యార్థులను దత్తత తీసుకుని, వారి తల్లిదండ్రులకు ప్రతి రోజూ ఉదయమే వేకప్ కాల్స్ చేస్తూ చదివిస్తున్నామని తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. డిసెంబర్ మొదటి వారంలో ఉదయం నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని, తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రాజలింగం, తఫీ పాషా, ముఖేష్, అంజయ్య, శ్రీధర్, సత్యం, సారయ్య, ప్రభాకర్, కరుణాకర్, రమేష్, సువర్ణ, కరుణ, హైమ విద్యార్థులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో కేజీబీవీ ఎదుట ధర్నా

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేజీబీవీ పాఠశాల ఎదుట ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అరుణ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని కేజీబీవీ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డ్ మంజూరు చేయాలని ,కేర్ టేకర్ ను నియమించాలని, ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్

జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ మహబూబాబాద్

మహబూబాబాద్‌లో నవంబరు 30, డిసెంబరు 1వ తేదీల్లో జిల్లా స్థాయి సైన్స్ ఎక్సిబిషన్‌చ ఇన్స్పైర్ మనక్ అవా ర్డుల ప్రదర్శన నిర్వ హిస్తున్నట్టు డీఈవో డాక్టర్ రవీందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25సంవత్సరానికి సంబంధించి సుస్థిర భవిష్యత్తు కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రధానాంశంగా ఆహారం ఆరోగ్యం, శుభ్రత, రవాణా, కమ్యూనికేషన్స్, సహజ వ్యవసాయం, విపత్తు నిర్వహణ, గణిత నమూనా, వ్యర్థాల నిర్వహణ, వనరుల నిర్వహణఅనే ఉప అంశాలపై ఆరు నుంచి 12వ తరగతి విద్యార్థులకు బాలవైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించబడుతుందని డీఈవో తెలిపారు, దీనితో పాటు జిల్లాస్థాయి ఇన్స్పైర్ మనక్ పోటీలు జరగుతాయన్నారు. ఇన్స్పైర్ లో 83అవార్డులు ప్రదర్శించబడుతాయని ఈసైన్సు ప్రదర్శనలు జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల అనంతారం, మహబూబాబాద్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

కేజీబీవీ బిభాగంలో టిఎస్ యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మహబూబాబాద్

కేజీబీవీ ఉపాధ్యాయ, ఉద్యోగుల సమావేశంలో కేజీబీవీ విభాగంలో టిఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్ స్వరూప, ప్రధాన కార్యదర్శి షేక్ మున్ని, జిల్లా కోశాధికారి బి జ్యోతి, ఉపాధ్యక్షులు శారదా,విజయ, నీలిమ, సాల్కు, స్వప్న వసంత, ఆర్ శ్రీలత, కార్యదర్శులుగా స్వర్ణలత, విమల అకౌంటెంట్, రజిత ఏ ఎఎన్ఎం ,పార్వతి, రమాదేవి సిఆర్టి, రాని సిఆర్టి, కల్పన పిజిసిఆర్టి గంగారం, లలిత సిఆర్టి కొత్తగూడ, ఇంగ్లీష్ సిఆర్టి కొరివిను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు టిఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో కేజీబీవీ సమస్యలు పరిష్కారం చేసే వరకు పోరాడుతామని అన్నారు.

కేజీబీవీ సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలి

టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ



నవతెలంగాణ నెల్లికుదురు

కస్తూరిబాగాంధీ పాఠశాల ఉద్యోగ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో బుధవారం విరామం సమయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీ ఉద్యోగ సిబ్బందిచే దశాబ్దకాలంగా ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమదోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఉద్యోగులకు సమాన పనికి-సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కేర్ టేకర్ నీయమించాలని చేయాలని, ఉపాధ్యాయులకు ఒత్తిడి తగ్గించే విధంగా ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న,పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సుమలత,మండల అధ్యక్ష, కార్యదర్శులు రంజిత్ కుమార్,జనార్ధన్, నాయకులు నరేందర్,భాస్కర్, యుగేందర్, కేజీబీవీ ఉపాధ్యాయులు రమ, శోభారాణి, సరోజ, వినోద, సుమతి ,వనిత, స్వరూప ,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

కబ్జా కోరల్లోని వాగులను కాపాడుకోవాలి

లంబాడీల ఐక్యవేదిక ముఖ్య సమన్వయకర్త జగదేవ్ రమేష్‌నాయక్



నవతెలంగాణ- మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గంలోని ఆకేరు, పాలేరు వాగులు కబ్జా కోరల్లో ఉన్నాయని, వాటిని వెలికి తీసి కాపాడుకోవాలని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్‌నాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మండలంలోని పురుషోత్తమయగూడెం వద్ద ఉన్న ఆకేరువాగు కబ్జాకు గురైన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రమేష నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకోవాలని ప్రకతి వైపరిత్యాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త వహించాలని రమేష్ నాయక్ కోరారు. భవిష్యత్‌లో మళ్లీ మళ్లీ నష్టం జరుగకుండా జిల్లా పాలన అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. రెండు వాగులకు ఇరువైపులా రైతులు వాగులు కబ్జా చేస్తున్న విషయం ప్రభుత్వాధికారులకు తెలిసినా వివిధ మండలాలకు సంబంధించిన రెవెన్యూ అధికారులు, ఉన్నతాధికారులు ఎలాంటి సూచనలు, చర్యలు తీసుకోవడం శోచనీయమన్నారు. వాగులకు హద్దులు ఏర్పాటు చేసి వాటిని దాటకుండా రైతులకు సూచించాలని, హద్దులు దాటి వచ్చే రైతులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తానంచర్ల వద్ద కోట్యతండా, వాల్యతండా, అజ్మీరాతండాలకు వెళ్లడానికి తానం చర్లనుండి వేయాల్సిన వంతెన పనులు అంచనా వేసి మొదలు పెట్టాలని కోరారు.

విద్యార్థులకు మార్కెట్ చైర్మన్ చేయూత



నవతెలంగాణ కేసముద్రం రూరల్

మండలంలోని కల్వల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు 100రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక తరగతుల సమయంలో సాయంత్రం పూట స్నాక్స్ సమకూర్చి మార్కెట్ చైర్మన్ గంటా సంజీవరెడ్డి విద్యార్థులకు చేయూతగా నిలిచారు. పదో తరగతిలో ఉన్నత ఫలితాలు సాధించేందుకు ప్రత్యేకంగా వందరోజుల పాటు పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు తరగతులు బోధిస్తున్నారు. ఈ క్రమంలో సాయంత్రం పూట ఆకలితో విద్యార్థులు అలమటించకుండా ఉండేందుకు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి రూ.10వేలతో ప్రతిరోజు స్నాక్స్ ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. ఈ మేరకు బుధవారం పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్లను అందజేశారు. గత విద్యా సంవత్సరంలో గ్రామ సర్పంచ్‌గా పని చేసిన సంజీవరెడ్డి విద్యార్థులకు స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ పదో తరగతిలో ఉన్నతమైన ఫలితాలు సాధించి జిల్లా వ్యాప్తంగా కలవల ఉన్నత పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ బండారు నరేందర్, ఉపాధ్యాయులు యాకాంబరం, సదానందం, శంకర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని గంధం పల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఉపేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బుధవారం బుధవారం ఆయన కుటుంబాన్ని టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి కొలిపాక వెంకటస్వామి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి కుటుంబానికి భరోసా కల్పిస్తూ రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు.

ఆపద్బాంధవుల కోసం ఎదురుచూపు



నవతెలంగాణ-టేకుమట్ల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన మాడుగుల సంధ్య క్రాంతికుమార్‌ల కుమారుడు వీరేంద్ర బ్రెయిన్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. వీరేంద్ర తండ్రి కరోనా వచ్చి చనిపోయాడు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో తల్లి చికిత్స కోసం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించింది. కాగా తాము తెచ్చుకున్న డబ్బులు అయిపోవడంతో చికిత్స కోసం 14 లక్షల రూపాయలు అవుతాయని డాక్టర్లు చెప్పడంతో ఆపద్బాంధవుల కోసం ఎదురుచూస్తున్నారు. దయచేసి తన కుమారుడు బతకడానికి ఎవరైనా ఆర్థిక సహాయం అందించాలని తల్లి సంధ్య అపన్న హస్తం కోసం ఎదురుచూస్తోంది.

మంత్రి శ్రీధర్‌బాబుకు ఆహ్వానం



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం అనుబంధ దేవాలయమైన ఆదిముక్తేశ్వరస్వామి ఆలయం ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠ కార్యక్రమం చేపట్టనున్నారు. ఈమేరకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి డి శ్రీధర్‌బాబును దేవస్థానం కార్యనిర్వాహణాధికారి, అర్చక స్వాములు మంగళవారం రాత్రి కలిసి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మారుతీ కార్యనిర్వహణాధికారి, బుర్రి శ్రీనివాస్ సూపరింటెండెంట్, వైకుంఠపాండా వేద పండితులు, పనకంటి ఫణీంద్ర శర్మ ఉప ప్రధాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు

'ఉపాధి'లో పశువుల పాకలు



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలానికి 45 యూనిట్లు కేటాయింపు
ఈజీఎస్ పూర్తి సబ్సిడీపై నిర్మాణాలు
రైతుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

మనుషులు తల దాచుకోవడానికి ఇల్లు ఎంతో అవసరమో.. పశువులు, గొర్రెలు, మేకలు ఆరోగ్యంగా ఉండటానికి షెడ్లు, కొట్టాలు(పాకలు) అంతే ముఖ్యం. వీటిని నిర్మించుకోవడానికి ఆర్థిక స్తోమత లేని చాలామంది పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, పందుల పెంపకందారులు ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి రైతులు, పెంపకందారులు పశువుల పాకల నిర్మాణాలను పూర్తిగా సబ్సిడీపై నిర్మించుకోవడానికి ప్రభుత్వం ఆర్థిక సాయమందించేందుకు ప్రణాళికలు రూపొం దించింది. ఇందులో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీలో వీటి నిర్మాణాలకు కసర త్తును పూర్తి చేసింది. ఆసక్తి గల రైతులు, పెంపకం దారుల నుంచి దరఖాస్తులను కోరుతోంది.

గతంలో మండలంలోని వివిధ గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 11 వరకు పశువుల పాకల నిర్మాణాలు అధికారులు చేపట్టారు. కాగా చాలా గ్రామాల్లో రైతులు, పశువుల పెంపకందారులకు పశువుల పాకల్లేవు. దీంతో పశువులను ఆరుబయట, చెట్ల కింద కట్టేస్తున్నారు. వాన, చలి, ఎండకు తట్టుకో లేక రోగాలబారిన పడుతున్నాయి. దూడలు, మేకలు, లేగలు, గొర్రె పిల్లలు మ త్యవాత పడుతున్నాయి. వానాకాలంలో మేత తడిసి వృథా అవుతోంది. అడవి జంతువులతోపాటు కుక్కల దాడుల సంఘటనలున్నాయి. దీంతో వాటి పెంపకందారులకు తీవ్ర నష్టం జరుగుతోంది. వీటి బారి నుంచి కాపాడుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం పశువుల పాకల నిర్మాణాలు చేపడుతుండటంతో రైతులు, వివిధ పశువుల పెంపకందారులకు మంచి అవకాశం లభించింది.

45 యూనిట్లు కేటాయింపు..

మండలంలో 15 గ్రామ పంచాయతీలుండగా.. గొర్రెలు, పశువులు, కోళ్లు, పందుల పాకల నిర్మా ణాలకు జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 45 యూనిట్లు కేటాయించారు. గొర్ల పాక నిర్మాణానికి రూ.లక్ష, పశువుల పాకకు రూ.82వేలు, కోళ్ల షెడ్డు నిర్మాణానికి రూ.70వేలు, పందుల పాక నిర్మాణానికి రూ.80వేలు ఇవ్వనున్నారు. గొర్రెల పాక నిర్మాణానికి 20 గోర్లు, పశువుల పాక నిర్మాణానికి 5 పశువులు, కోళ్ల షెడ్డుకు 100 కోళ్లు, పందుల పాకకు 15 పందులను దరఖాస్తు దారులు కల్గి ఉండాలని అధికారులు తెలిపారు. పశువుల పాకలు నిర్మించుకోవడానికి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో జాబ్ కార్డు, ఆధార్ కార్డు, సన్న, చిన్నకారు రైతై ఉండటం తోపాటు గ్రామ పంచాయతీ తీర్మానం, పశు వైద్యాధికారి సర్టిఫై చేయాల్సి ఉంటుంది. పదిహేనున్నర ఫీట్ల పొడవు, 10 ఫీట్ల వెడల్పుతో వీటి నిర్మాణాలు చేపట్టను న్నారు. వీటి నిర్మాణాలను పూర్తి చేసిన అనంతరం రైతుల బ్యాంక్ అకౌంటులో ఈజీఎస్ పథకం ద్వారా డబ్బులు జమ చేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

రైతులకు అవగాహన కల్పించాలి

ఉపాధిహామీ పథకంలో వందశాతం సబ్సిడీ అందిస్తున్న పశువుల పాకల నిర్మాణాలపై పల్లెల్లో రైతులకు,పశువుల యజమానులకు మండల పరిషత్, ఉపాధిహామీ అధికారులు కల్పించాలి.అవగాహన లేకనే పల్లెల్లో పాకలు నిర్మాణాలు చేపట్టడం లేదు.

-అక్కల బాపు యాదవ్, రైతు సంఘం నాయకుడు

దరఖాస్తు చేసుకోవాలి

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పశువులు, గొర్రెలు, పందుల పాకలు, కోళ్ల షెడ్ల నిర్మాణాలకు అర్హత గల రైతులు, పశువుల పెంపకందారులు గ్రామ పంచాయతీల్లో దరఖాస్తు చేసుకోవాలి. వాటిని పరిశీలించిన తరువాత అర్హులకు మంజూరు చేస్తాం. నిర్మాణాలు పూరైన అనంతరం వాటి కొలతలు వేసి డబ్బులు మంజూరు చేస్తాం.

- ఉపాధిహామీ ఏపీఓ హరీష్

ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లది గురుతర బాధ్యత

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని



నవతెలంగాణ - ములుగు

న్యాస్ పరక్-2024 సర్వే ను విజయవంతం చేయడంలో ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లది గురుతర బాధ్యత అని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అన్నారు. దేశవ్యాప్తంగా డిసెంబర్ 4న నిర్వహించబడుతున్న న్యాస్ పరక్-2024 సర్వే నిమిత్తం ములుగు జిల్లాలోని ఎంపిక చేయబడిన 70 పాఠశాలలకు గాను 140 మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాలకు గాను ములుగు గౌట్ హైస్కూల్ యందు, తాడ్వాయి, ఏటునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాలకు సంబంధించి ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు ఏటూరునాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని మాట్లాడుతూ ములుగు జిల్లాలో ఎంపిక చేయబడిన పాఠశాలల్లో సర్వే విజయవంతం చేయాలన్నారు. 4వ తేదీన నిర్వహించబడే సర్వేకు ప్రధానోపాధ్యాయులు అబ్జర్వర్లకు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్లకు సహకరించాలని అన్నారు. సర్వే పూర్తి చేసి ఫారాలు అన్ని డిఇఓ కార్యాలయంలో అందజేయాలని అన్నారు. ఆయనవెంట న్యాస్ పరక్-2024 జిల్లా కోఆర్డినేటర్ ఇ. సూర్యనారాయణ, సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి అప్పని జయదేవ్, రిసోర్స్ పర్సన్లు సోమారెడ్డి, సూర్యనారాయణ, ఏటూరు నాగారం మండల విద్యాశాఖ అధికారి కోయడం మల్లయ్య, ప్రధానోపాధ్యాయులు సాంబశివ రావు పాల్గొన్నారు.

జీవనోపాధికి సాయమందించడం గొప్ప విషయం

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నిజమైన పేదల జీవనోపాధికి సహాయం అందించడం చాలా గొప్ప విష యం అని పరకాల మాజీ మార్కెట్ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలం లోని మోరంచపల్లి గ్రామంలో 'ది రే ఆఫ్ హోప్' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామంలోని నిరుపేద చిరు వ్యాపారులకు తోపుడు బండ్ల పంపిణీ చేశారు. రఘునాథ్ రెడ్డి పాల్గొని దొరం రవీందర్ రెడ్డి సహకారంతో బోరెడ్డి.జితేందర్ రెడ రూ.10వేలు, సంపత్ రూ.10వేలు, సురేందర్ రెడ్డి రూ.10వేలు, హారిక రూ.10వేలు రామ్మూర్తి రూ.10వేలు ఆర్థిక సహకారంతో తోపుడుబండ్లను కొనుగోలు చేసి చిరు వ్యాపారులు పబ్బ ప్రమీల, రత్నాన్ని లక్ష్మి, మక్కిడే బిక్షపతికు అం దజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నూకల నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ లకిడా కమల వెంకన్న,మాజీ ఉపసర్పంచ్ సండేసార్ రాజేశ్వరరావు, గ్రామ పెద్దలు నరెడ్ల తిరుపతిరెడ్డి, గాదం సదానందం,చుక్క రమేష్, మెరుగు దేవేందర్, పైండ్లశంకర్, రావుల విష? తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 15న బీసీ సంఘం రౌండ్ టేబుల్ సమావేశం : బీసీ సంఘం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డిసెంబర్ 1న జరిగే బీసీల రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయాలని బీసీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వేడుక మందిరంలో రౌండ్ టేబుల్ సమావేశం కొరకు సన్నాక సమావేశం నిర్వహించారు. జిల్లా బీసీ ముఖ్య నాయకులు, సంఘాల నాయకులు, కుల నాయకులు దిశా నిర్దేశం చేశారు. బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు సాధించడం కోసం, ఈ డబ్ల్యూ ఎస్ రద్దు చేయడం కొరకు, తదితర హక్కుల కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో బిసి నాయకులు దాసరి కిరణ్, జోగా బుచ్చయ్య,పైడిపల్లి రమేష్, బర్ల.గట్టయ్య, విజయగిరి సమ్మయ్య, శేఖర్ నాని, నర్సింగరావు, శ్రీనివాస్, మహేందర్, రాజు, శంకర్, సమ్మయ్య, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాల తనిఖీ

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను బుధవారం జిసిడిఓ రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట గదులను వాష్ రూములను పరిశీలించారు. విద్యార్థులకు చేసిన వంటను రుచి చూశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఎక్కువ మంది విద్యార్థులు పదికి పది శాతం జీపీఏ సాధించాలని అన్నారు. ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించి జిల్లాలో మంచి ర్యాంకులు తెచ్చుకోవాలని సూచించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధి కుందూరుపల్లిలో బుధవారం దివంగత వంగ వెంకటమ్మ, దుర్గయ్య స్మారకర్థం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరకాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య సహాయకులచే నిర్వహించారు.గ్రామానికి చెందిన 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. 25 మందికి కంటి ఆపరేషన్ ఉచితంగా చేయనున్నట్లు నిర్వాహకులు వంగ కుమార స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆప్తమిక్ గుంటోజు వెంకన్న, ఆల్లం శ్రవణ్ ,శెట్టి రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వ విజయాలను చాటి చెప్పేందుకే

విజయోత్సవాల నిర్వహణ
ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను చాటి చెప్పే దిశగా విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కాటారంలో శివకిరణ్ గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ హర్షతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం, విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడారు. గత సంవత్సరం డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. గడిచిన సంవత్సర కాలంలో మహిళలు రూపాయ ఖర్చు పెట్టకుండా బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తున్నందుకు విజయోత్సవాలు జరుపుతున్నామన్నారు. పేదలకు ఇచ్చిన మాట ప్రకారం పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గత పది సంవత్సరాలలో ఉద్యోగాలు లేక చాలా కష్టాలు పడ్డ నిరుద్యోగ యువతకు 10 నెలల కాలంలో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు తెలిపారు. అడవి సోమనపల్లి ప్రాంతంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు చేపట్టామని గుర్తు చేశారు. రైతు రుణ మాఫీ చేశామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ అందిస్తున్నామని అన్నారు. గతంలో తరుగు పేరిట రైతులు పడిన బాధను శాశ్వతంగా పరిష్కరిస్తూ మద్దతు ధరపై ఎటువంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా గుట్టలకు, రోడ్లకు కాకుండా అసలైన రైతులకు, కౌలు రైతులకు లబ్ధి చేకూర్చేలా త్వరలో రైతు భరోసా పథకం అమలు చేస్తామని తెలిపారు వాణిజ్య వ్యాపారాలు విస్తరించే విధంగా మంథని మంచిర్యాల ను కలుపుతూ గోదావరి నది పై బ్రిడ్జి నిర్మాణానికి రూ.120 కోట్లు మంజూరు చేసామని త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. మంథని పట్టణానికి బైపాస్ రోడ్డు, 13 వార్డులలో సిమెంట్ రోడ్డులు డ్రైనేజీ మొదట ఒక సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. మంథని పట్టణంలో 40 మంది యువకులకు ఉపాధి కల్పిస్తూ చిన్న సాఫ్ట్వేర్ కంపెనీ ప్రారంభించామని, భవిష్యత్తులో మరిన్ని కంపెనీలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతున్నామన్నారు. నిరుపేదల సొంతింటి కల నెరవేరుస్తామన్నారు.

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు అభివృద్ధికి రూ.571 కోట్లు

గోదావరి నదిపై గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభమైన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు గత ప్రభుత్వం హాయంలోనే రూ.571 కోట్ల నిధులు మంజూరయ్యారని, నాలుగు రోజుల క్రితం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో భూసేకరణ అభివృద్ధి పనుల నిధుల కోసం సమీక్ష నిర్వహించినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. వచ్చే ఏడాదిలోగా ప్రాజెక్టు పూర్తి చేసి 45 వేల ఎకరాలకు నీరు అందించే కార్యక్రమంలో భాగంగానే సమీక్ష నిర్వహించామని అన్నారు. ఉత్తం కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి పనులు పూర్తి చేసేందుకు సహకిరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్..

నీరు వధాగా పోతున్నా పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం రంగాపూర్ గ్రామం లోని మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద పైపులైన్ పగిలిపోయి నీరు వధాగా పోతోంది. రంగాపూర్ లో నీటి సమస్య వెంటాడుతున్నా... మిషన్ భగీరథ నీరు వధాగా పోతున్నా.. సంబంధిత మిషన్ భగీరథ అధికారులు నిర్లక్ష్యంతో పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు పరిశీలించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మిషన్ భగీరథ అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదే విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నవీన్‌ను వివరణ కోరగా పైప్ లైన్ లీకేజీ సమస్యను పరిష్కరించి గ్రామంలో నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలు పరిష్కరించాలి


జిల్లా అధ్యక్షుడు ఇనిగాల కృష్ణమూర్తి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా అధ్యక్షుడు ఇనిగాల కృష్ణమూర్తి కోరారు. తెలంగాణ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా కృష్ణ మూర్తి మాట్లాడుతూ... గత ప్రభుత్వం జీవో 121 ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వీఆర్వోలందరిని రీడిప్లాయ్మెంట్ పేరుతో వివిధ శాఖలలో సర్దుబాటు చేసి వీఆర్వోల ఉద్యోగ భద్రతకు ప్రమోషన్లకు తీవ్రమైన అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులలో గ్రూపు 4 ద్వారా నియమించబడే జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు గాను వివిధ శాఖలలో ఉన్న విఆర్‌ఓలను తీసివేసి గ్రూపు 4 అభ్యర్థులతో ఆ ఖాళీలను భర్తీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయని అన్నారు. దీంతో రాష్ట్రంలో విఆర్వోలు అందరు ఆవేదనకు గురయ్యారన్నారు. జిల్లా కలెక్టర్ ఈ విషయంపై ప్రభుత్వానికి తగిన నివేదిక అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కోశాధికారి వెంకటస్వామి, ప్రచార కార్యదర్శి చిలుకమారి చంద్రమోహన్, నాయకులు జనగాం లక్ష్మీనారాయణ, అంతడుపుల శ్రీనివాస్, రమేష్, బోయరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



నవతెలంగాణ -తాడ్వాయి

మండలంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్బంగా మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవ రావు ఆధ్వర్యంలో మండలంలోని ఉన్న అన్ని ప్రాథమికోన్నత ఆశ్రమ పాఠశాల నుంచి బుధవారం ఇంద్రనగర్ పాఠశాలలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఇంగ్లీష్ మీడియంలో వ్యాసరచన పోటీలో కె ప్రాణహిత(ఏహెచ్‌ఎస్ గర్ల్స్ ఊరట్టం పాఠశాల), వి ఉమారాణి(కేజీబీవీ ఆశ్రమ పాఠశాల) తెలుగు మీడియం విద్యార్థులు జి నాగచైతన్య (జడ్‌పిహెచ్‌ఎస్ ఇంద్రానగర్ పాఠశాల), జి ప్రశాంతి(ఇంద్రనగర్ జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల) విజేతలుగా నిలిచారు. వీరు జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలకు ఎంపిక అయినట్లు తెలిపారు. అనంతరం విజేతలను సత్కరించారు. ఈ సందర్బంగా మండల విద్యాశాఖ అధికారి రేగ కేశవరావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి కష్టపడి చదవడం అలవర్చుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని ఆ దిశగా నిరంతరం సాధన చేయాలని సూచించారు. క్రమశిక్షణతో ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు అన్నారు. సెల్ ఫోన్లతో సమయాన్ని వృథా చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్, రజిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీల నియంత్రణలో విఫలం

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్



నవతెలంగాణ -ములుగు

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం జిల్లాలో ఇసుక లారీలను నియంత్రించడంలో విఫలమైందని, మంత్రులు, నాయకులకు ముడుపులు చెల్లించుకుంటూ ఇసుక మాఫియా రెచ్చిపోతోందని విమర్శించిన ప్రస్తుత నాయకులు నేడు ఎందుకు నోరు మెదపడం లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రోజు ఇసుక లారీల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు పోతున్నా కాంగ్రెస్ నిర్లక్ష్యం వీడట్లేదని అన్నారు. అధికారులు రోడ్డు భద్రతా కల్పించడంలో విఫలం అయ్యారన్నారు. ప్రభుత్వం ఖజానా నింపుకోవడంలో ఉన్న శ్రద్ధ ప్రజల ప్రాణాలను కాపాడడంలో లేదన్నారు. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను సైతం పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు. జిల్లా ఎమ్మెల్యే, మంత్రి సీతక్క స్పందించి జిల్లా ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని ఇసుక లారీలను నియంత్రించాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జాతీయ రహదారిపై ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలెపు శ్రీను,మాజీ సర్పంచ్ ఆదిరెడ్డి,నగేష్, పాల్గొన్నారు.

విద్యార్థులతో పనిచేపిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మండల కేంద్రంలో ఆయా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులతో పని చేయించుకుంటున్నారని వారిపై అధికారులు స్పందించే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జగటి రవితేజ డిమాండ్ చేశారు. బుధవారం ఆకులవారి ఘనపూర్ ప్రాంతంలోని ప్రభుత్వ ప్రైమరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సందర్శించారు. ఈ క్రమంలో పాఠశాల విద్యార్థి కాంపౌండ్ వాల్ ఎక్కి కరెంటు తీగలను సరిచేస్తుండడాన్ని గమనించామన్నారు. ఆ విద్యార్థికి ఏమన్నా జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయని నిలదీసినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రధాన ఉపాధ్యాయునిపై ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే తరహాలో ఆయా ప్రభుత్వ పాఠశాలలో కూడా ఉపాధ్యాయులు విద్యార్థులతో అనేక రకాల పనులు చేయించుకుంటున్నారని చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సోడి అశోక్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్క చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

దళిత సంఘం నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య

నవతెలంగాణ-మంగపేట

జాతీయ మానవ హక్కుల కమిషన్, హైకోర్టులు అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆపాలని నోటీసులు పంపిన వాటిని బేఖాతర్ చేస్తూ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీతక్కకు న్యాయస్థానాలపై గౌరవం లేదా అని, ఉంటే నిరూపించుకోవాలని దళిత సంఘాల నాయకుడు చిట్టి మల్ల సమ్మయ్య ప్రశ్నించారు. బుధవారం మండల కేంద్రంలో సమ్మయ్య దళిత నాయకులతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ పట్ల నిజమైన గౌరవం ఉంటే మండల కేంద్రంలోని తెలంగాణ సెంటర్ లో గతంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.మానవ హక్కుల కమీషన్ హైకోర్టు నోటీసులకు విరుద్ధంగా విగ్రహాన్ని ఆవిష్కరించి ప్రజలకు ఏం సందేశం ఇచ్చారని అన్నారు. అలాగే తొలగించిన విగ్రహాన్ని కూడా ప్రతిష్టించే విధంగా అధికారులకు సూచనలు చేయాలని కోరారు. లేదంటే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు, దళిత సంఘం నాయకులు పూసల నరసింహారావు, యాసం హరీష్, జయరాజ్, సురేష్, రాజు, మల్లేష్ ప్రశాంత్, తదితరలు పాల్గొన్నారు.

డిసెంబర్ 1న మాలల సింహ గర్జన సభ

మాల మహానాడు జిల్లా కన్వీనర్ గంగెల్లి విజయ్

నవతెలంగాణ-తాడ్వాయి

డిసెంబర్ 1న హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా కన్వీనర్ గంగెల్లి విజయ్ కోరారు. మాలల సింహ గర్జన సభ పోస్టర్లను బుధవారం మాల సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు తాము వ్యతిరేకులం అన్నారు. హైదరాబాదులో నిర్వహించే ఈ సభకు మాలలు అధికంగా తరలివెళ్లి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా జేఏసీ నాయకులు బందెల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి దానకర్ నరసింహారావు, మరి లక్ష్మయ్య, చిట్టి పెల్లి బిక్షపతి, బందెల సమ్మయ్య, కనుమల్ల శ్రీను, బాబు, మరి నరసయ్య కాటా నరసింహారావు, చిన్న బాబు, సతీష్ సంతోష్, సంజయ్, వంశీ, మాల కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలని వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- మల్హర్‌రావు

డిసెంబర్ 1న హలో మాల.. చలో హైదరాబాద్ లో నిర్వహించే మాలల సింహగర్జన సమావేశాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు మంథని నియోజకవర్గ కన్వీనర్ నూకల బాంయ్య, కో కన్వీనర్ బండి రాజయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర కో కన్వీనర్ నల్లాల కానక రాజు, ,కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో మాల సింహగర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. భూపాలపల్లి జిల్లా కో కన్వీనర్ మండల రాహుల్,మండల కన్వీనర్ పసుల పోచయ్య, కో కన్వీనర్ నార రమేష్, బండి స్వామి, రావుల అంజనేయులు,.బండి సుధాకర్,బండి రనధీర్ రావు.మహిళా విభాగం మండల కన్వీనర్ రావుల కల్పన మొగిలి,రావుల నిర్మల,జంజేర్ల స్వరూప,దండు కల్పన, తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం ఆర్థికసాయం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు పెరుమండ్ల కూమార స్వామిగౌడ్ అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం గీతా పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ 10వేల ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవి, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, గౌడ సంఘం నాయకులు తాళ్ల పెల్లి యాదగిరి గౌడ్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్,రావుల అశోక్, మార్క కుమార్, మాదాసు మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్‌పూర్ మండలంలోని ఎన్కపల్లి గ్రామానికి చెందిన చింతకాని ఎర్రయ్య మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను ఎన్కపల్లి మాజీ సర్పంచి పర్శాబోయిన లక్ష్మణ్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు గంగుల దుర్గయ్య యాదవ్ ఆధ్వర్యలో బుధవారం పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పిట్ల చంద్రమౌళి, కాంగ్రెస్ గ్రామ నాయకులు ముక్కర వెంకటయ్య, సల్పాల రమేష్, సల్పాల రాజయ్య, సంగ రాజయ్య,బైరవెన మల్లేష్,వేముల పర్వతాలు, జగరి చిన్న రజమాల్లు, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
గురువారం నవంబర్ 28, 2024
www.navatelangana.com

చౌటపల్లి సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను పదవుల నుండి తొలగించాలి

ఆర్ఎస్పీ డిమాండ్

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని చౌటపల్లి పిఏసిఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు కుమ్మక్కై ప్రభుత్వం నుండి వచ్చిన నిధులలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని వారిపై వెంటనే విచారణ చేపట్టి పదవుల నుండి తొలగించాలని ఆర్ ఎస్ పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ డిసిఒకు 10మంది డైరెక్టర్స్ గత నెల28న తేదీన చేసిన ఫిర్యాదుపై డిసిఒ తక్షణమే సమగ్ర విచారణ జరిపించి చైర్మన్, వైస్ చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీసీఒ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చౌటపల్లి పిఏసిఎస్‌లో జరిగిన అవినీతి అక్రమాలపై వరంగల్ డిసిఒకు డైరెక్టర్లు ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్న ఇంతవరకు విచారణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నామన్నారు.ఇప్పటికైనా అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి రైతుల సొమ్మును దుర్వినియోగం చేసిన చైర్మన్ వైస్ చైర్మన్ నుండి రికవరీ చేసి చైర్మన్ వైస్ చైర్మన్‌లను పదవుల నుండి తొలగించి వాస్తవాలు ప్రజల ముందు ఉండే విధముగా వరంగల్ డిసిఒ శ్వేత పత్రం ద్వారా ప్రజలకు తెలుపాలని ఆయన కోరారు.



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై జీనత్ కుమార్

నవతెలంగాణ-గార్ల

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్-100పై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై జీనత్ కుమార్ విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం సైబర్ నేరాలు-కమ్యూనిటీపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-100కు కాల్ చేయాలని చెప్పారు. అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో హెచ్ యం జోగయ్య,హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ,ఉపాధ్యాయులు జి.శ్రీనివాస్, వార్డెన్ రాధిక తదితరులు ఉన్నారు.



వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేసి నెలకు రూ.12వేల జీవన భృతిని అందించేలా కృషి చేయాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినట్లు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలోని తాసిల్దార్ కోడిచింతల రాజుకు వినతిపత్రం అందించారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యవసాయ కార్మికులకు రూ.12వేలు జీవనభృతి ఇస్తానన్న హామీ ఇచ్చి ఇంతవరకు అమలు చేయలేదన్నారు. దేశవ్యాప్తంగా 14కోట్ల వ్యవసాయ కూలీలకు కేంద్ర ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు చమత్కారాలతో విమర్శలు చేసుకుంటూ కూలీలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయ కూలీలకు కనీసంగా జీవన భృతి నెలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బుర్గుల రమేష్, జిల్లా నాయకులు పాపారావు, కందాల రంగయ్య, నరసమ్మ, రామకృష్ణ, వెంకటయ్య పాల్గొన్నారు.

పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

-ఎస్టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్టియూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానంద్ గౌడ్ అన్నారు. బుధవారం ఎస్టియు జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరాచారి అధ్యక్షతన నిర్వహించిన ఎస్టియు జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయుల మెడికల్ రియంబర్స్మెంట్, విధానాన్ని మార్చి ఆన్‌లైన్‌లో ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలను వెంటనే విడుదల చేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ల మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని కోరారు. సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. కర్మకాండము చేసిన ఉద్యోగికి 15రోజుల వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలన్నారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏ లో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి మినిమం టైం స్కేలు ఇవ్వాలన్నారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్ టి యు అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా జాక్టో పక్షాన బలపరిచామని,ఆయన గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు కొరివి సుధాకరా చారి, ప్రధాన కార్యదర్శి జి. యాకుబ్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు గుంటుక యాకయ్య, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, డి. చంద్రమౌళి, జి.శ్రీనివాస్, సిహెచ్. రమేష్, హరికృష్ణ చారి, ప్రభాకర్ రావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ, సర్వశిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలి

-యూటీఎఫ్ మరిపెడ మండల శాఖడిమాండ్

నవతెలంగాణ మరిపెడ




కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ), అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం (మినిమం టైమ్ స్కేల్) అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మరిపెడ మండల అధ్యక్ష, కార్యదర్శులు లింగానాయక్, ప్రభాకర్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కేజీబీవీ మరిపెడలో నల్ల బ్యాడ్జీలు, ప్లే కార్డులు ధరించి ఉద్యోగులు, ఉపాధ్యాయులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లింగా నాయక్ మాట్లాడుతూ ఉద్యోగులకు చాలీచాలని జీతాలతో జీవితాలు గడుపడం రోజు రోజుకు భారమవుతుందని, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుకుంటున్నాయని, పని భారం ఎక్కువ అవుతున్నా జీతాలు పెరుగటం లేదని ఉపాధ్యాయులుఉద్యోగులు వాపోతున్నారన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనా చారి, మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షులు నెహ్రు,సభ్యులు గోవర్ధన్, ప్రసాదరావు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మాధవి, ఉపాధ్యాయులు ఉప్పలమ్మ జ్యోతి, శ్రీలత,రమ,భవాని ఉమాదేవి, కనకలక్ష్మి జ్యోతి పాల్గొన్నారు.

'ఏకలవ్య' భవన నిర్మాణ పనులు చేపట్టాలి

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి సురేందర్

నవతెలంగాణ-గూడూరు



నూతనంగా నిర్మిస్తున్న ఏకలవ్య గురుకుల పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సురేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రతిష్టాత్మకంగా పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న ఏకలవ్య గురుకుల పాఠశాల నేటి వరకు భవన పనులు ప్రారంభించక పోవడం బాధాకరమన్నారు. భవన నిర్మాణానికి నిధులు మంజూరైనా స్థల వివాదంతో పనులు ఆగిపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వెంటనే ఎమ్మెల్యే కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి స్థల వివాదంలో ఉన్న రైతులను పిలిచి వారి సమస్య పరిష్కరించి భవన నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అద్దె భవనంలో తరగతులు నిర్వహించడంతో అరకొర వసతుల మధ్య విద్యార్థులు చదువు కొనసాగించలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి నూతన భవనంలో విద్య అందించే దిశగా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని లాలు తండా గ్రామపంచాయతీ పరిధిలోని రూప్లతండా లో ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రూపుల తండాకు చెందిన ధరావత్ వెంకన్న నాలుగు ఎకరాల గడ్డివాము దగ్ధం అయినట్లు తెలిపారు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఎస్సై మురళీధర్‌రాజ్ సంఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు.అగ్నిమాపక కేంద్ర వాహనం ద్వారా సిబ్బందితో మంటలు అదుపు చేశారు. బాధితుడు వెంకన్నకు సుమారు రూ. 25వేల నష్టం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.



మార్నేని రవీందర్‌కు ఉద్యోగుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-నెక్కొండ

తెలంగాణ కోఆపరేటివ్ ఆపెక్స్ బ్యాంక్, జిల్లా సహకార సంఘం కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు మార్నేని రవీందర్‌రావును శాఖ ఉద్యోగులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడెం సురేష్ ఆధ్వర్యంలో మార్నేని రవీందర్‌రావు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెప్పారు. మోడెం సురేష్‌తోపాటు జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు అటుగూరి వెంకటయ్య, కోశాధికారి రమణాచారిలు రవీందర్‌రావుతో పలు అంశాలను చర్చించినట్లు చెప్పారు.



చిన్నారిని ఆశీర్వదించిన ఎడ్ల నారాయణరెడ్డి

నవతెలంగాణ- చెన్నారావుపేట

మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన కల్లెపు నరేష్-జీవన సాగరిక దంపతుల ప్రథమ పుత్రిక వామిక మొదటి పుట్టిన రోజు వేడుకకు సీనియర్ నాయకులు ఎడ్ల నారాయణరెడ్డి హాజరైన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లెపు నర్సయ్య కల్లెపు ఎల్లగౌడ్, కల్లెపు నడిపి రవి, కల్లెపు చిన్న రవి,శ్రీకాంత్,బాబు,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

డాటా ఎంట్రీని జిల్లా ప్రథమ స్థానంలో ఉంచాలి : ఎంపీడీఓ

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఇంటింటి సర్వే వివరాలను ఆన్లైన్లో డాటా ఎంట్రీ వేగవంతం చేయాలని, జిల్లా ప్రథమ స్థానంలో ఉంచాలని వర్ధన్నపేట ఎంపిడీవో వెంకటరమణ అన్నారు. ఆపరేటర్లు నిర్దేశించిన గడువులోగా వేగవంతంగా పూర్తి చేయుటకు కృషి చేయాలన్నారు. బుధవారం మండల కేంద్రంలోని డాటా ఎంట్రీని పరిశీలించారు. ఆపరేటర్లతో మాట్లాడి పలు సందేహాలకు నివృత్తి చేశారు. ఈ సందర్శనలో ఎంపీ ఈఓ ధనలక్ష్మి సూపరింటెండెంట్ జానకి, సీనీ గోలి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శులు రామారావు, దేవేందర్ తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
గురువారం నవంబర్ 28, 2024
www.navatelangana.com

నూతన దంపతులకు మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ మండల నాయకుల ఆశీర్వచనాలు



నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు వెల్లంపల్లి మాజీ ఉపసర్పంచ్ గౌరవ కూర వెంకటరాజు రెడ్డి కూతురు తరని రెడ్డి ఎంగేజ్‌మెంట్ కార్యక్రమం జమ్మికుంట ఫంక్షన్ హాల్‌లో వైభవంగా నిర్వహించారు. మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, ఉపాధ్యక్షులు మోతె రాజమౌళి, మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య, ఏఎంసి డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు తోడేటి కుమార్ గారు మాజీ సర్పంచ్ పొలాల సర్వోత్తమ్ రెడ్డి ఎలాబోయిన రాజేందర్,పోల్సాని దేవేందర్ రావు ఆరేపల్లి తిరుపతి, ప్రవీణ్ రావుకన్నవేణి సర్వోత్తమ్ రావు, రాజేందర్, బండ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సామిల్ కార్మికుల వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

సామిల్, టింబర్ డిపోలలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ కోరారు. బుధవారం 43వ డివిజన్ రామగోపాలపురం పరిధిలోని సామిల్, టింబర్ డిపో వర్కర్స్ టిఆర్ఎస్ కెవి నుండి ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా ఒక కుటుంబం బ్రతకాలంటే నేడు రూ.25వేల నుండి రూ. 28వేలు వరకు ఖర్చు వస్తున్నందున ఆ దిశగా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. సామిల్, టింబర్ డిపో ఓనర్స్ అసోసియేషన్ యజమాన్యం గమనించి కార్మికుల వేతనాలతో కూడిన అగ్రిమెంట్ చేయాలని లేనిపక్షంలో కార్మికులు చేయబోయే సమ్మెకు యజమాన్యమే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు కార్యనిర్వాహక అధ్యక్షుడు దండు లక్ష్మణ్ సహాయ కార్యదర్శి తాళ్లపల్లి జాన్ పాల్ నాయకులు ఇస్మాయిల్, మల్లేశం, రాజలింగం, సారంగం, సమ్మయ్య, ఖాదర్ కరీం,హాఫిజ్, సలీమ్, హుస్సేన్, శ్రీను, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.



మహా పాదయాత్రలో వర్ధన్నపేట ఉద్యమకారులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ చేపట్టిన ఉద్యమకారుల సంకల్ప మహా పాదయాత్రలో వర్ధన్నపేట ఉద్యమకారులు పాల్గొన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం నుండి వేములవాడ వరకు సంకల్ప మహా పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్‌తో కలిసి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి, పాదయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం పట్టణ అధ్యక్షులు పులి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి మాడిశెట్టి లక్ష్మణ్,ఉపాధ్యక్షులు కన్నం కుమారస్వామి, తుమ్మల రవిందర్,ఆలిలి నాగార్జున, విలాసాగరపు వెంకట్,షబ్బీర్, రమేష్, గోధుమల విక్రమ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

సంక్షేమ వసతి గృహాల తనిఖీచేసిన అధికారులతో కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-వరంగల్



సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మౌలిక సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంక్షేమ వసతి గృహాలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో భోజనం నాణ్యత, మౌలిక సదుపాయాలు తెలుసుకునేందుకు జిల్లావ్యాప్తంగా నియమించిన 46 మంది జిల్లాస్థాయి అధికారులు తహసీల్దార్లు, ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వసతి గృహాలు, ప్రభుత్వ విద్యా సంస్థల్లో రెండు రోజుల పాటు విస్తృతంగా తనిఖీలు చేసి అక్కడి పరిస్థితులపై అధికారులు నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించిన మేరకు తనిఖీ చేసి అధికారులు నివేదికలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నివేదిక ఆధారంగా సక్రమంగా నిర్వహణ జరగని సంబంధిత సంక్షేమ వసతి గృహం, ప్రభుత్వ విద్యా సంస్థలు, పాఠశాలల బాధ్యులు, అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అధికారులు తరచుగా ఆయా మండలాలలోని వసతి గృహాలకు ప్రభుత్వ విద్యా సంస్థలకు ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మౌలిక వసతులు కల్పించే లా చూడాలన్నారు. ఈ సమీక్షలో ఇన్చార్జి అద నపు కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, జిల్లా పశుసంవర్ధక అధికారి బాలకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

రెండు లక్షల రుణ మాఫీ రైతులకు ఉపశమనం..!



రైతుల ఖాతాలో నేరుగా జమ

సంతోషం వెలిబుచ్చుతున్న రైతన్నలు

ఆర్థికంగా నిలదొక్కుకుంటామని రైతుల ఆశాభావం

నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం లోపు లోనే రైతులకు రెండు లక్షల మాఫీ చేయడం పట్ల చాలామంది రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటి వరకు జరిగిన రుణ మాఫీ మొదటి విడతలో 27900 రైతులకు గాను రూ.151.11కోట్లు, రెండవ విడతలో 19677 రైతులకు గాను రూ. 175.81 కోట్లు,మూడవ విడతలో 12063 రైతులకు గాను రూ.147.44 కోట్లు,ఇప్పటి వరకు జరిగిన రుణ మాఫీ మొత్తం 59640 రైతులకు గాను రూ. 474.76కోట్లు రైతుల ఖాతాలో జమ అయ్యాయని సమాచారం. పంట రుణాల మాఫీ చేయడం చిన్న, సన్నకారు రైతులకు చాలా పెద్ద సహాయం మని చెప్పడం విశేషం.రైతులు రుణాన్ని తిరిగి చెల్లించడానికి చాలా ఇబ్బంది పడే వారు , కానీ ఈ రుణ మాఫీ రైతాంగానికి చాలా ఒత్తిడి నుండి రక్షించిందని రైతులు అనుకుంటున్నారు.

ఈ రుణమాఫీ వలన రైతులు తిరిగి ఎదగడానికి, అభివృద్ధి చెందడానికి సహాయపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.రైతులు ఈ రుణ మాఫీ వలన తిరిగి రుణం పొందుటకు, పంటలు పండించుటకు చాలా ఉప యోగ పడి ఆర్థికంగా నిలదొక్కు కోవడానికి, రైతు కుటుంబాభివృద్ధికి ఎంతగానో దోహద పడిందని, ఈ రుణ మాఫీ రైతుల వ్యవసాయ భవిష్యత్తుపై కొత్త ఆశలను కలిగించినట్లు రైతులు తెలుపుచున్నారు.ఇప్పటి వరకు సన్న ధాన్యం అమ్మిన రైతులు 363 మంది. ఇందుకు గాను రూ. 38.37 కోట్ల బోనస్ సంబధిత రైతుల ఖాతాలో జమ చేసి నట్లు సమాచారం. మిగతా కొంతమంది రైతులకు కొన్ని అనివార్య కారణాలవల్ల రైతుల బ్యాంకు ఖాతాలో జమ కాని వారికి సైతం త్వరితగతిన జమ చేయాలని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

1.60 లక్షల రుణ మాఫీ అయ్యింది : లిజాబోతు వినోద వెంకటాపురం



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం చాలా ఆనందంగా ఉంది. మాది వరంగల్ జిల్లా, గ్రామం వెంకటాపూర్ , రూ.1.60 లక్షలు రుణం మాఫీ అయ్యింది. తిరిగి 1.20 లక్షల రుణం తీసుకొని జొన్న పత్తి వరికి సంబంధించిన పంటలకు ఖర్చులకు పూర్తిగా వాడుకున్నాం.

లిరుణమాఫీ చేయడం సంతోషం : కొమ్మ రెడ్డి పూలమ్మ వరంగల్ జిల్లా నెక్కొండ)



బ్యాంకులో ఉన్న రూ 1.10 లక్షలు రుణం మాఫీ అయింది. తిరిగి రూ.1.40 లక్షలు కొత్తగా రుణం తీసుకున్నాను.వాటిని పురుగు మందులకు, కూలీల ఖర్చులకు చాలా ఉపయోగపడ్డాయి.రాష్ట్ర ప్రభుత్వం చిన్నసన్న కారు రైతుల ముఖాల్లో సంతోషం కలిగిస్తుంది. రుణ భారంతో ఉంటున్న రైతులు రుణమాఫీ చేస్తూ తిరిగి రుణము ఇవ్వడం రైతులు ఆర్థికంగా నిలతొక్కుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుంది.

లౌకికవాదం, ప్రజాస్వామ్యం తొలగించాలనే పిటిషన్‌పై ఖండన

నవతెలంగాణ-నర్సంపేట

భారత రాజ్యాంగంలో లౌకికవాద, ప్రజ స్వామ్యం అనే అంశాలను తొలగించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ సుప్రీమ్ కోర్టులో పిటిషన్ వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆర్‌పిఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నిందన్నారు. విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలు, కులాలు, మతాలు ఉన్న భారత దేశంలో ప్రజల ప్రజాస్వామ్య హ క్కులను కాపాడేందుకు డాక్టర్ బీఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదాన్ని చేర్చారని తెలిపారు. అందుకు భిన్నంగా బీజేపీ ఒకే దేశం, ఒకే మతం అనే నినాదం అమలు చేయడానికి రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్రకు పూనుకుందని విమ ర్శించారు.రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు బీజేపీ, మనువాదుల కుట్రలను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు తిప్పికొట్టాలన్నారు. నవంబర్ 26న నుంచి జనవరి 26 వరకు చేపట్టనున్న రాజ్యాంగ పరిరక్షణ కార్యక్ర మాలను జయప్రదం చేయాలని కోరారు.

సోషల్‌మీడియాల్లో మత విద్వేషాలు రెచ్చగొడితే చర్యలు తప్పవు: ఎస్సై

నవతెలంగాణ-నెక్కొండ

సోషల్ మీడియాలో మత విద్వే షాలను రెచ్చ గొట్టేలా పోస్టులు పెడితే బాధ్యుడితో పాటు సంబంధిత గ్రూప్ అడ్మిన్లపై కఠిన చర్యలు తీసు కుంటా మని నెక్కొండ ఎస్సై మహేందర్ హెచ్చ రించారు. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్‌తో పాటు పలు సోషల్ మీడి యాల్లో మత విద్వేషాలకు, వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం, రెండు వర్గాలనడుమ తగాదాలు సృష్టించేలా పోస్టులు పెడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని ఎస్సై హెచ్చరించారు. సంబ ంధిత పోస్టులను పంపిన వ్యక్తులతో పాటు గ్రూపులకు సంబం ధించిన అడ్మిన్లపై సైతం చర్యలు తప్పవ న్నారు. నిషేధిత పోస్టులను పంపిన వెంటనే గ్రూపు అడ్మిన్లు తొలగించి పోస్టు చేసిన వ్యక్తిని గ్రూపుల్లోనుండి తొలగించాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | నవంబర్ 28, 2024 | www.navatelangana.com

హనుమకొండ బస్‌డిపోలో వనభోజనాల మహోత్సవం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పవిత్ర కార్తీక మాసం సందర్భంగా టీజీఎస్ఆర్‌టిసిలో వరంగల్ రీజియ న్‌లోని హనుమకొండ డిపో లోపనిచేస్తున్న ఉద్యోగులందరికీ వారి జీవిత భాగస్వాములకు 'వనభోజనాలు' నిర్వహించడం జరిగింది. వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను మాట్లాడుతూ గత మూడేళ్లలో ఆర్టీసీ ఉద్యోగులు చేస్తున్న కృషికి గుర్తింపుగా, టిజిఎస్ఆర్‌టి సీఎండి సజ్జనార్ ఆదేశానుసారం కార్తీకమాసం సందర్భంగా వనభోజనాలు హనుమకొండ డిపోలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు కూడా నిర్వహించడం జరిగింది. డిపోలో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో డిపో సిబ్బంది మధ్య ఐక్యతను పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ బి ధరం సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, డిప్యూటీ రీజినల్ మేనేజర్ కేశరాజు భాను కిరణ్ , వరంగల్-1 డిపో మేనేజర్ వి.మోహన్ రావు, పర్సనల్ ఆఫీసర్ వరంగల్ పి. అర్పిత, అకౌంట్స్ ఆఫీసర్ వరంగల్ ఎల్.రవీందర్, చంద్రశేఖర్, నాజియా, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంజెబిపి గురుకుల పాఠశాల తనిఖీ



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం తహసిల్దార్ కాల్వాల సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను, వంటగది, టాయిలెట్స్, డైనింగ్‌హాలు, తరగతి గదులను, స్టోర్ రూమ్ ను సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ రేవతి కి సూచించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. భోజన విషయమై విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు లేక చీకటిగా ఉంటుందని సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ రేవతి తహసిల్దార్ కు విన్నవించుకోగా, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని అన్నారు.

దీక్ష దివాస్‌ను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఈనెల 29 న బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ చేపట్టబోయే దీక్ష దివాసును జయప్రదం చేయుటకు పార్టీ శ్రేణులు కదిలి రావాలని హసన్ పర్తి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బండి రజనీ కుమార్ పిలుపు నిచ్చారు. బుదవారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రజనీ కుమార్ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ, ప్రస్తుత ప్రజాప్రతినిధులందరూ దివాస్ లో పాలుపంచుకోవాలని కోరారు. కేసీఆర్ ఆమరణ నిరహర దీక్ష ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర సిద్ధించిందని అన్నారు. భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం ఉన్నది కాబట్టి, తప్పకుండా ప్రతి కార్యకర్త విధిగా హాజరు కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ 66 డివిజన్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీదర్,చుంచు రవీందర్, మల్లారెడ్డి, వాసుదేవ రెడ్డి, ఎస్ నాగరాజు, వేణు గోపాల్, వేల్పుల సాయి తదతరులు పాల్గోన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హాసనపర్తి మండలంలోని పెంబర్తి, గుంటూరుపల్లి, గ్రామంలో వినియోగదారులకు ఉదయం 12 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏడీ అశోక్ తెలిపారు. నేషనల్ హైవే రోడ్ పనుల కారణంగా విద్యుత్తు నిలిపివేయడం జరుగుతుంది కావున వినియోగదారులు సిబ్బందికి సహ కరించాలని ఏడీ అశోక్ తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన దొమ్మటి

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొర్రి కుమార్ చెల్లెలు రవళి-సునీల్ దంపతులను ఆశీర్వదించిన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల ప్రధాన కార్యదర్శి మలహాల్ రావు, మండల నాయకులు పాడి ప్రతాపరెడ్డి, పెద్దబోయిన రవియాదవ్, ఈర్ల చిన్ని, జిల్లా నాయకులు గోల్కొండ సదానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఆశీర్వదించారు.

వరంగల్ ఎన్ఐటీలో ఐదురోజుల వర్క్‌షాప్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ 27 నవంబర్ 2024 నుండి 1 డిసెంబర్ 2024 వరకు రీసెంట్ ట్రెండ్స్ ఇన్ సాఫ్ట్వేర్ టెస్టింగ్ పై ఐదు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహిస్తోంది. బుధవారం రోజున ఐదు రోజుల వర్క్ షాప్ ను ప్రారంభించారు . ఈ వర్క్‌షాప్‌కు అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ మరియు ఐఐటి భిలాయ్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ మద్దతు తెలిపారు. ప్రారంభోత్సవానికి ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి, డీఆర్‌డీఎల్ హైదరాబాద్ ఐటీ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ సౌమెన్ కుమార్ రాయ్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సంవత్సరం వర్క్‌షాప్ యొక్క థీమ్ ఫైనాన్సియల్ సెక్యూరిటీ. ఐదు రోజుల పాటు జరిగే ఈ వర్క్‌షాప్‌లో దేశవ్యాప్తంగా 40 మంది ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్‌లు పాల్గొంటారు .ప్రారంభోత్సవంలో ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ, వర్క్‌షాప్ థీమ్‌ను అభినందిస్తూ, ఈ అంశం చాలా ముఖ్యమైనదని మరియు ఈ ప్రాంతంలో చాలా మంది శిక్షణ పొందాల్సిన అవసరం ఉందని అన్నారు. డాక్టర్ సౌమెన్ కుమార్ రాయ్, శాస్త్రవేత్త జి డిఆర్‌డిఎల్ ఒక ముఖ్యమైన అంశంపై ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించినందుకు సమన్వయకర్తలను అభినందించారు. రాబోయే ఐదు రోజులలో పాల్గొనేవారికి గొప్ప అభ్యాస అనుభవాన్నిపొందాలని ఆకాంక్షించారు. ప్రొ.సంఘరత్న గాడ్‌బోలే, ఎన్ఐటీ వరంగల్‌కు చెందిన ప్రొఫెసర్ సంజయ కుమార్ పాండా, ఎన్ఐటీ రూర్కెలాకు చెందిన ప్రొఫెసర్ దుర్గాప్రసాద్ మహాపాత్ర ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

మహిళలకు స్ఫూర్తిదాయకం గుజ్జేటి సరిత



నవతెలంగాణ-ఎల్కతుర్తి

శ్వేత విప్లవ పితామహుడు నర్గిస్ కొరియన్ జయంతి సందర్భంగా, జరుపుకునే జాతీయ పాల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా, గోపాలపురంలోని శ్రీ మల్లికార్జున డైరీ అండ్ డైరీ ప్రొడక్ట్స్‌లో బుధవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతూ క్షీర విప్లవంతో ఎంతోమంది లక్షాధికారులు అయ్యారు, స్వయంకషితో గుజ్జేటి రజిత శ్రీమల్లికార్జున డైరీ అండ్ డైరీ ప్రొడక్ట్స్ ఏర్పరచుకొని రెండు ఆవులతో ప్రారంభమై నేడు 50 పశువులతో పాల ఉత్పత్తులు ముల్కనూరు మహిళా సహకార డైరీకి, ప్రతిరోజు సరాసరి 100 లీటర్ల అందజేస్తూ, గత రెండేళ్లుగా ముల్కనూరు మహిళా సహకార డైరీకి అత్యధిక పాలు విక్రయించి పాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో నిలిచి, అత్యధిక బోనస్ పొందడంతో పాటు ప్రత్యక్షంగా పదిమందికి ఉపాధి కల్పించడం మహిళలకు స్ఫూర్తిదాయకం అన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని లేనిపక్షంలో కృత్రిమ పాల పంపిణీతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, రాష్ట్రంలో సుమారు 20 రకాల బ్రాండ్లతో పాల ఉత్పత్తులు విక్రయాలు జరుగుతున్నాయని తెలిపారు. అందులో సహకార సొసైటీల ద్వారా సేకరిస్తున్న పాలు మాత్రమే నాణ్యత కలిగి ఉంటాయని, మిగతావన్ని నాశిరకంగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ మా శ్రీవారు రమేష్ చందర్ ప్రోత్సాహం, మా డైరీ ఫామ్‌లో పనిచేస్తున్న సిబ్బంది సహాయ సహకారాలే ఈ విజయానికి కారణం వారికి ఎంతో రుణపడి ఉంటాను అన్నారు.

అయ్యప్ప స్వాముల ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయ ప్రాంగణంలోని గణపతి ఆలయంలో బుధవారం అయ్యప్ప స్వామికి, వినాయకునికి ఆలయ అర్చకులు ఆరుట్ల కష్ణమాచారి వేదమంత్రోచ్చారణల మధ్య పంచామత అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి, అయ్యప్ప స్వాములు దిడ్డి రమేష్, బొల్లపల్లి సదానందం, కొప్పుల శ్రీధర్ రెడ్డి, గట్టు కిషన్, గోరంటల ప్రశాంత్, శ్రీకాంత్, అఖిల్ చంద్ర పాల్గొన్నారు.

అమరజీవి పోటు ప్రసాద్‌కు విప్లవ జోహార్లు



నవతెలంగాణ-హసన్‌పర్తి

భారత విప్లవోద్యమంలో ఉద్యమ నేతగా విద్యార్థి ఉద్యమంలో యువజన పోరాటంలో చిన్నతనం నుండే విప్లవ భావాలను ఆకలింపు చేసుకుని తిరుగుబాటే ఆయుధంగా, విద్యార్థి యువజన రాష్ట్ర నేత పోటు ప్రసాద్ మరణం తీరని లోటు అని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్రనాయకులు నేదునూరి రాజమౌళి,గీత కార్మిక సంఘం నాయకులు మూడెం రాజేందర్ గౌడ్ అన్నారు. ప్రసాద్ పూర్తి కాలం పార్టీ ప్రజాసంఘాలలో పనిచేస్తూ ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా కొనసాగుతున్న నేపథ్యంలో పోటు ప్రసాదు బుధవారం రోజున ఖమ్మంలో వాకింగ్‌చేస్తూ అమరత్వం కావడం విచారకరం బాధాకరం పోటు ప్రసాదు మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని ఒక ప్రకటనలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మార్క్సిస్టు సిద్ధాంతం పట్ల నిబద్ధతతో నిరంతరం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని చైతన్యాన్ని నింపినటువంటి మహోన్నతమైన వ్యక్తి పోటు ప్రసాద్ ఆకస్మిక మరణం కామ్రేడ్స్‌లో దుఃఖాన్ని నింపినప్పటికీ మరింత పట్టుదలతో శ్రామిక ప్రజల విముక్తి కొరకు పని చేయడమే నిజమైన నివాళి అని తెలిపారు.

స్థానిక సంస్థల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

గ్రామ పంచాయతీ ఎన్నికలలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని హౌజుబుజుర్గు కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎస్డి.షరీఫ్ అన్నారు. యువత అధికారంలో ఉంటే గ్రామ రూపురేఖలు మార్చే సత్తా ఉందన్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తే వారి ఆలోచనలతో పల్లెలు అభివృద్ధి చెందుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో దేశ, రాష్ట్ర భవిష్యత్తు యువత చేతుల్లో ఉంటుందని అన్నారు. యువత విజ్ఞానం, నూతన ఆలోచనలు , సాంకేతిక పరిజ్ఞానంతో గ్రామాలను అభివద్ధి దిశగా నడిపిస్తారన్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు యువకుల్ని రాజకియ్యాల్లో ప్రోత్సహించాలని కోరారు.

నిరసనలు విరమించిన పీటీఐ

త్వరలో కొత్త వ్యూహం రూపొందిస్తామని వెల్లడి



ఇస్లామాబాద్ : మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ వీధి నిరసనలు నిర్వహించిన పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పీటీఐ) మద్దతుదారులు తమ ఆందోళనలను విరమించారని స్థానిక మీడియా బుధవారం తెలిపింది. మంగళవారం రాత్రి రాజధాని ఇస్లామాబాద్‌లో భద్రతా బలగాలు దాడి చేసి, వందలాదిమందిని అరెస్టు చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం వెలువడింది. తాత్కాలికంగా నిరసనలను విరమించినట్లు పార్టీ ఒక ప్రకటనలో తెలిపిందని జియో న్యూస్ బ్రాడ్‌కాస్టర్ తెలిపింది. సెంట్రల్ ఇస్లామాబాద్‌లో ఒక ప్రాంతంలో లైట్లన్నింటినీ తీసివేసి, పెద్ద మొత్తంలో బాష్పవాయు గోళాలను ప్రయోగించారని జియో న్యూస్, ఎఆర్‌వై బ్రాడ్‌కాస్టర్ తెలిపాయి. దీంతో నిరసనకారులు మొత్తంగా చెల్లా చెదురైపోయారని పేర్కొన్నారు. బుధవారం ఉదయం నగర కార్మికులు ఆ ప్రాంతంలోని శిధిలాలను తొలగించి, షిప్పింగ్ కంటెయినర్లను కొన్నింటిని తొలగించారు. భారీ బందోబస్తు చర్యలతో నిండిన ఆ ప్రాంతంలో ఆందోళనకారులు వాహనాలు చాలావరకు అక్కడే వుండిపోయాయి. పార్టీ నిరసనలను విరమించిందని పెషావర్ నగర అధ్యక్షుడు తెలిపారు. సరైన రీతిలో సంప్రదింపులు జరిపిన తర్వాత కొత్త వ్యూహం రూపొందిస్తామని చెప్పారు.

విప్లవ నేత కాస్ట్రోకు అరుణాంజలి

వర్ధంతి సందర్భంగా హాజరైన జనసంద్రం



హవానా : మన జ్ఞాపకాల్లో వారు రగిలించిన జ్వాలలు రగులుతున్నంత కాలమూ వీరులకు మరణం లేదు. ఇందుకు విరుద్ధంగా, లక్షలాదిమంది ప్రజల ఆకాంక్షలకు, గౌరవానికి చిహ్నంగా మారిన వ్యక్తులను మనం విస్మరిస్తే ఇక మనం మన గమ్యాన్ని పోగొట్టుకున్నట్లే. ఒక వెయ్యి సంవత్సరాలు గడిచినా కూడా హవానా యూనివర్శిటీ మెట్లు ప్రతి నవంబరు 25వ తేదీన జన సంద్రంతో పులకిస్తాయి. ఆ జనాల మదిలో ఫైడెల్ కాస్ట్రో పేరు ప్రతిధ్వనిస్తూ వుంటుంది. ఆ మహా విప్లవ వీరుడు మనల్ని వదిలివెళ్ళి 8సంవత్సరాలైన సందర్భంగా ఈ సోమవారం కూడా ఇవే దృశ్యాలు చోటు చేసుకున్నాయి.

ఈ నెల 25 సాయంత్రం జరిగిన కార్యక్రమానికి క్యూబా కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ ఫస్ట్ సెక్రటరీ, దేశ అధ్యక్షుడు మిగ్వెల్ డియాజ్ కానెల్, పొలిటికల్ బ్యూరో సభ్యులు, పార్లమెంట్ అధ్యక్షుడు, సెంట్రల్ కమిటీ నిర్వహణా కార్యదర్శి ప్రభృతులు హాజరయ్యారు. తమ ప్రియతమ నేతకు విప్లవాంజలి ఘటించారు.కాస్ట్రో చూపిన దారిలో ముందుకు సాగుతూ, ఆయన కన్న కలలు న్యాయం, శాంతిలను సాకారం చేయడమే మనం ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అని రివల్యూషనరీ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (ఎఫ్‌ఎఆర్) పొలిటికల్ డైరెక్టరేట్ అధిపతి అయిన మేజర్ జనరల్ విక్టర్ రోజో రామోస్ పేర్కొన్నారు.

నేడు మనం పెను సవాళ్ళను ఎదుర్కొంటున్నాం, అనేక ప్రతికూలతలు, పరిమితులు కూడా వున్నాయి. అయితే అవసరాలు వనరులను అధిగమించవచ్చు కానీ సంకల్పశక్తిని, మనిషి సృజనాత్మకతను అధిగమించలేవని మనకు చూపించిన మహా నేతను మనం ఇక్కడ స్మరించుకోవాల్సి వుందని రోజో రోమోస్ వ్యాఖ్యానించారు.

6న ఎరాయ లైఫ్‌స్పేస్ షేర్ల విభజన

హైదరాబాద్ : ఎరాయ లైఫ్‌స్పేస్ లిమిటెడ్ షేర్ల విభజన రికార్డ్ తేదిని డిసెంబర్ 6గా నిర్ణయించినట్లు తెలిపింది. రూ.10 ముఖ విలువ కలిగిన షేర్లను ఒక్కోదాన్ని పది ఈక్విటీ షేర్లుగా విభజించడానికి అక్టోబర్ 19న ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది. తాజాగా షేర్ల విభజన తేదిని ప్రకటించింది. ఇటీవల ఈ సంస్థ ఎబిక్స్‌క్యాష్ గ్లోబల్ సర్వీసెస్, టెలికం, ఇ-కామర్స్ సంస్థల నుంచి కాంట్రాక్టులను పొందినట్లు పేర్కొంది

హెచ్‌డీఎఫ్‌సీ నుంచి ప్రగతి సేవింగ్స్ ఖాతాలు

న్యూఢిల్లీ : గ్రామీణ, చిన్న పట్టణాల ప్రజల బ్యాంకింగ్ అవసరాలను తీర్చేందుకు ప్రత్యేకంగా ప్రగతి సేవింగ్స్ ఖాతాను అందుబాటులోకి తీసుకువచ్చామని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ తెలిపింది. ప్రస్తుతం తమ శాఖల్లో 51 శాతం చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లోని 4600 పైగా శాఖల్లో రైతులతో సహా, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులకు తక్కువ నిర్వహణ వ్యయాలతో ఈ ఖాతాలను జారీ చేయనున్నట్టు తెలిపింది.

ఫియోనా రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌కి బ్రాండ్ అంబాసిడర్‌గా నటి కీర్తి సురేష్



హైదరాబాద్: బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎడిబుల్ ఆయిల్స్ తయారీదారు, ఫియోనా రిఫైండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్ అంబాసిడర్‌గా నటి కీర్తి సురేష్‌ను నియమించుకుంది. బంగే ఇండియా, బీ2సీ, వైస్ ప్రెసిడెంట్ & బిజినెస్ హెడ్ వినయ్ శ్రీవాస్తవ ఇలా అన్నారు: "ఫియోనా రిఫైండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా కీర్తి సురేష్‌ను స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. కీర్తి యొక్క విలువలు మరియు ఆరోగ్యకరమైన జీవనం పట్ల అంకితభావం భారతీయ గృహాలకు పోషకాహారం మరియు నాణ్యమైన వంట పరిష్కారాలను అందించే ఫియోనా యొక్క మిషన్‌తో సజావుగా సరిపోతాయి. భారతదేశం అంతటా ఉన్న ప్రేక్షకులతో ఆమె అనుబంధం వారి వంటలో ఆరోగ్యం మరియు నాణ్యతను విలువైన వారి కోసం ఫియోనాను ఉత్తమ ఎంపికగా మార్చే మా లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంలో సహాయపడుతుంది.

బిజినెస్

మధ్యతరగతికి ఆర్థిక సవాళ్లు

పడిపోతున్న ఆదాయాలు | పట్టణ వినిమయంపై తీవ్ర ప్రభావం

న్యూఢిల్లీ : భారత్‌లోని మధ్యతరగతికి ఆర్థిక సవాళ్ల పెరిగాయి. ఆదాయాలు తగ్గడంతో వారి వినిమయంపైనా ప్రభావం పడుతోంది. మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ నివేదిక ప్రకారం.. మధ్యతరగతిని ముఖ్యంగా మూడు సవాళ్ల వెంటాడుతున్నాయి. ఆర్థిక మందగమనానికి తోడు టెక్నాలజీ సమస్యలు, కుటుంబాల ఆదాయాలు క్షీణించడం. ఒకప్పుడు ఉపాధి పొందడంలో అత్యంత కీలకంగా ఉన్న మధ్యతరగతి ప్రజలు ఇప్పుడు ఆటోమేషన్, ఇతర సాంకేతికతతో ఆ వర్గం వారికి ఉద్యోగాలను లేకుండా చేస్తోంది. అదే విధంగా కార్యాలయాలు, ఫ్యాక్టరీల్లోనూ క్లరికల్, సూపర్‌వైజరీ పోస్టులు తగ్గాయి.



"అవుట్‌సోర్సింగ్, ఆటోమేషన్ వాటితో ఖర్చు తగ్గించే చర్యల కారణంగా అనేక మేనేజర్ స్థాయి పోస్టులు అదృశ్యమవుతున్నాయి. ఎఐతో కొన్ని ఉద్యోగాలు పోతున్నాయని ఇటీవల విప్రో చైర్మెన్ ప్రేమ్‌జీ వ్యాఖ్యలే నిదర్శనం. వైట్‌కాలర్ ఉద్యోగాల్లో ఇబ్బందులు పెరుగుతున్నాయి." అని నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్ మాజీ చైర్మెన్ పిసి మోహనన్ పేర్కొన్నారు. కరోనా తర్వాత భారత వృద్ధి మందగించింది. ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలోకి నెట్టబడింది. 2008 ఆర్థిక పతనం వంటి సంక్షోభం కాకపోయినప్పటికీ 2024-25 సెప్టెంబర్ త్రైమాసికంలో కార్పొరేట్ ఆదాయాలు భారీగా తగ్గాయి. గడిచిన రెండు దశాబ్దాల్లో ఇదే అత్యంత క్షీణత. ఆర్థిక వ్యవస్థలలో ఇటువంటి తిరోగమనాలు సాధారణమే అయిప్పటికీ.. మధ్యతరగతిపై వాటి ప్రభావం తీవ్రంగా ఉంది. వినియోగాన్ని భారీగా తగ్గిస్తుంది.

ఆర్‌బీఐ గణంకాల ప్రకారం.. గడిచిన 50 ఏండ్లలో ఎప్పుడూ లేని విధంగా జీడీపీలో కుటుంబాల పొదుపు భారీగా పడిపోయింది. పెరుగుతున్న గృహ రుణాల భారం పరిస్థితిని మరింత దిగజార్చింది. స్థూల పొదుపులు స్థిరంగా ఉన్నప్పటికీ, అన్‌సెక్యూర్డ్ రుణాలు పెరగడం నికర పొదుపులను దెబ్బతీస్తున్నాయి.

తక్కువ ఆదాయాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. మధ్యతరగతి ప్రజల వ్యయాలు తగ్గడంతో పట్టణ వినిమయం తగ్గిందని ఇటీవల నెస్లే ఇండియా ఎండీ సురేష్ నారాయణన్ పేర్కొన్నారు. మధ్యతరగతిలోని ప్రతికూల పరిస్థితుల వల్లే అమ్మకాలు పడిపోతున్నాయన్నారు. ఆహార పానీయాల రంగంలో రెండంకెల వృద్ధి రేటు ఇప్పుడు 1.5 శాతం నుంచి 2 శాతానికి పడిపోయిందని నారాయణన్ తెలిపారు.

ఇదే తరహాలో హిందుస్థాన్ యూనిలీవర్ సీఈఓ రోహిత్ జావా పేర్కొన్నారు. పట్టణ మార్కెట్లలో ముఖ్యంగా పెద్ద నగరాల్లో వినిమయం తగ్గిందన్నారు. మొత్తం ఎఫ్‌ఎంసీజీ కొనుగోళ్లలో మూడింటిలో రెండో వంతూ మధ్యతరగతి ప్రజలదే కావడం విశేషం. వచ్చే త్రైమాసికాల్లో ఈ తిరోగమనం కొంత తగ్గొచ్చని మార్సెల్లస్ రిపోర్ట్ పేర్కొంది. అయితే సాంకేతిక అంతరాయాలు, కుటుంబాల పొదుపులో మాత్రం ఒత్తిడి ఉండొచ్చని విశ్లేషించింది.

రాష్ట్రంలో ఏ హామీ అమలు కావట్లేదు

- ప్రశ్నిస్తే వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారు : ఢిల్లీలో కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎన్నికలకు ముందు డిక్లరేషన్లు, గ్యారెంటీలు, సబ్ గ్యారెంటీలు అంటూ ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కటీ అమలు చేయట్లేదని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జీ కిషన్‌రెడ్డి విమర్శించారు. అదేమని ప్రశ్నిస్తే నాయకులను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని చెప్పారు. బుధవారం రాష్ట్రానికి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రధాని నరేంద్రమోడీని కలిసిన అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ శాసనసభాపక్షనేత మహేశ్వరరెడ్డి తన కుమార్తె వివాహ పనులు ఉన్నందును హాజరు కాలేదని వివరణ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. రైతు రుణమాఫీ ఇప్పటికీ పూర్తికాలేదనీ, ఫించన్ల పెంపు జరగలేదని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. ఈ దశలో విజయోత్సవాలు చేయడం ఏంటని ఎద్దేవా చేశారు. మూసీపై సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నిస్తే, ఆయన నా డీఎన్ఏ గురించి మాట్లాడుతున్నారనీ, తాను పార్టీలు మారిరాలేదని ఘాటుగా సమాధానం చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ వైఫల్యాలపై డిసెంబర్ 1 నుంచి 5వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

సామాజిక బహిష్కరణలు సహించేది లేదు

- డీజీపీకి బీసీ కమిషన్ లేఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీల పేరుతో బీసీలను సామాజిక బహిష్కరణలు చేస్తే సహించేది లేదని బీసీ కమిషన్ హెచ్చరించింది. అలాంటివారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం డీజీపీకి కమిషన్ చైర్మెన్ జీ నిరంజన్ లేఖ రాసారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ (బీసీ కమిషన్) ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన బహిరంగ విచారణల్లో గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో బీసీ వర్గాల ప్రజలను నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో సామాజిక బహిష్కరణలకు గురిచేస్తున్న ఉదంతాలు తమదృష్టికి వచ్చాయని తెలిపారు. దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు.

ఆర్టీసీ కార్తికమాసం దోపిడీ

- మెజారిటీ సంఘాల జేఏసీ ఆరోపణ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కార్తీకమాసం వనభోజనాల పేరుతో ఆర్టీసీ యాజమాన్యం రూ.1.20 కోట్ల దోపిడీకి తెరలేపిందని టీజీఎస్‌ఆర్టీసీ మెజారిటీ కార్మిక సంఘాల జేఏసీ ఆరోపించింది. సంస్థలో పనిచేస్తున్న 40వేల మంది కార్మికుల దంపతులు సహా మొత్తం 80 వేల మందికి ఒక్కొక్కరికి రూ.150 చొప్పున ఖర్చు చేసేందుకు యాజమాన్యం సిద్ధమైందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కార్మికులు ఎవరూ కోరుకోలేదనీ, యాజమాన్యం ఆర్టీసీ సొమ్మును దోచుకొనేందుకే దీన్ని నిర్వహిస్తున్నదని జేఏసీ చైర్మెన్ ఇ అశ్వత్థామరెడ్డి (టీఎమ్‌యూ), కన్వీనర్ ఎమ్ నరేందర్ (ఎన్ఎమ్‌యూ), కో కన్వీనర్లు ఎర్రస్వామి కుమార్ (బీఎమ్ఎస్), వున్న హరికిషన్ (ఎస్‌టీఎమ్‌యూ) విమర్శించారు. డ్యూటీల్లో ఉన్న కార్మికులు, వారాంతపు సెలవుల్లో ఉన్న వారు, ఫస్ట్‌షిఫ్ట్ చేసి ఇండ్లకు వెళ్లినవారు, సెకండ్ షిఫ్ట్ చేసే కార్మికులు, స్పెషల్ ఆఫ్ డ్యూటీలో ఉన్నవారు, తిరుపతి, బెంగుళూరు వంటి లాంగ్ సర్వీసు డ్యూటీల్లో ఉన్నవారు, చిన్న పిల్లలు ఉన్నవారు వనభోజనాలకు భార్యలతో కలిసి ఎలా వస్తారని ప్రశ్నించారు. గతంలో కూడా గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్, ప్రగతి చక్ర అవార్డుల పేరుతో సంస్థ సొమ్మును దోపిడీ చేశారని ఆరోపించారు. కార్మికులు ఎవరూ కార్తీకమాస వనభోజనాలకు హాజరుకావొద్దనీ, నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. యాజమాన్యానికి కార్మికులపై అంత ప్రేమ ఉంటే జనవరి మాసం జీతంతో అదనంగా రూ.300 చొప్పున వారి అక్కౌంట్లలో జమచేయాలని డిమాండ్ చేశారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌కు పలువురు ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం స్పీకర్ పుట్టిన రోజు సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆయన్ను అధికార నివాసంలో కలిశారు. ప్రసాద్ కుమార్ కు పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజా ప్రతినిధుల అరెస్టులు అక్రమం

- మాజీమంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధుల అరెస్టులు అక్రమమని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఫుడ్ పాయిజన్ ఘటనలు వరుసగా జరుగుతున్నా మాగనూరు పాఠశాలను సందర్శించడానికి వెళ్తారనే నెపంతో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డితో పాటు, బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని ఆరోపించారు. "పాఠశాలలు సందర్శించడానికి వెళ్తే ప్రభుత్వానికి ఎందుకంత భయం?. పురుగులన్నం మాకొద్దు అని విద్యార్థులు రోడ్డెక్కి నినదిస్తుంటే ప్రభుత్వానికి పట్టింపు లేదు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులకు వెంటనే విడుదల చేయాలి. ఫుడ్ పాయిజన్ వల్ల ఆస్పత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించండి, ఇలాంటి ఘటనలు పునరావృతం చర్యలు తీసుకోవాలి" అని హరీశ్ డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేసి జేబులో పైసలు నింపుకున్నారని ఆరోపించారు. ఈ విషయంలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలోనే ఈ ప్రాజెక్ట్‌కు అన్ని అనుమతులు వచ్చాయని గుర్తు చేశారు. ఆర్భాటాల కోసమే శంకుస్థాపన నాటకమాడుతున్నారని పేర్కొన్నారు. చిన్న కాళేశ్వరంకు రూ.570 కోట్లు ఇస్తున్నట్టు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పినా ఇప్పటి వరకు ఎస్ఈ లేరని విమర్శించారు. ఇప్పటికైనా శ్రీధర్‌బాబు వాస్తవాలు మాట్లాడాలని హితవు పలికారు.

మిషన్ భగీరథ నీటిపై విశ్వాసం కల్గించాలి

- ఆర్వో ప్లాంట్లు, బోరు నీళ్ల వాడకాన్ని తగ్గించాలి
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగు నీటిపై ప్రజలకు విశ్వాసం కలిగించేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అధికారులను ఆదేశించారు. రూ. వేల కోట్లు ఖర్చు చేసి మిషన్ భగీరథ వ్యవస్థను ఏర్పాటు చేసినా, ప్రజలు ఇంకా ఆర్వో ప్లాంట్లు, బోరు నీళ్లపై ఆధారపడటం పట్ల ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మిషన్ భగీరథ తాగునీరుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న శుద్ధమైన తాగు నీటిపై ప్రతి గ్రామ పంచాయితీలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆర్వో నీరు, బోరు నీటి ద్వారా దీర్ఘకాలంలో ఏ విధమైన సమస్యలు తలెత్తుతాయో వివరించాలని పేర్కొన్నారు. మిషన్ భగీరథ నీటి నాణ్యతను ప్రజలకు వివరించేలా రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. వేసవి కాలంలో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా ఫిబ్రవరి, మార్చి మాసాల్లో క్రాష్ ప్రోగ్రాం నిర్వహించి డిపార్ట్ మెంట్ అధికారులనూ, పంచాయతీలను సన్నద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డిఎస్.లోకేష్ కుమార్, కృపాకర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- ఎల్బీ స్టేడియంలో వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- ఆ వేడుకలకు అన్ని చర్చిల అధిపతులను ఆహ్వానించండి
- 95 అసెంబ్లీ నియోజకవర్గాలు, జీహెచ్‌ఎంసి పరిధిలో 200 ప్రాంతాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహణ

క్రిస్మస్ సెలబ్రేషన్ కమిటీ సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. క్రిస్మస్ వేడుకల నిర్వహణపై బుధవారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సెలబ్రేషన్ కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులతో సమీక్షించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండు వందల ప్రాంతాలు, 95 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు ఏర్పాట్లు చేయాలన్నారు. జీహెచ్‌ఎంసితో పాటు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కమిటీలు వేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో జరిగే క్రిస్మస్ వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం హాజరవుతున్న వేడుకలకు రాష్ట్రంలో ఉన్న అన్ని చర్చిల అధిపతులు పాల్గొనే విధంగా చూడాలని సూచించారు. అన్ని చర్చిల అధిపతులకు, క్రైస్తవ మత పెద్దలకు క్రిస్మస్ వేడుకల ఆహ్వానాలను అందజేయాలని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్‌కు సూచించారు. సోషల్ వర్క్, మెడికల్, ఎడ్యుకేషన్, లిటరరీ, స్పోర్ట్స్, ఫైన్ ఆర్ట్స్ రంగాల్లో అవార్డులకు ఎంపికైన వారికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా లక్ష రూపాయలు, అదే విధంగా సోషల్ వర్క్, మెడికల్, ఎడ్యుకేషన్ అవార్డులకు ఎంపికైన సంస్థలకు రెండు లక్షల రూపాయల చెక్కులను అందిస్తామన్నారు. అవార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రధాన పత్రికల్లో నోటిఫికేషన్ వేయాలని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సబితను ఆదేశించారు. క్రిస్మస్ వేడుకలను అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

వీలైనంత త్వరగా రూ.6,000 పెన్షన్

వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ: మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వికలాంగులకు ప్రకటించిన రూ.6,000 పెన్షన్‌ను వీలైనంత త్వరగా అందజేస్తామని వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి సీతక్క తెలిపారు. త్వరలోనే వారికి సంబంధించిన బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను కూడా నింపనున్నట్టు ఆమె చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి స్టేయిడంలో వికలాంగుల క్రీడోత్సవాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైకల్యమున్నా బలమైన సంకల్పంతో క్రీడల్లో ప్రపంచ స్థాయిలో పతాకాలు సాధించడం చారిత్రక నిర్ణయమని అభినందించారు. అలాంటి వారిని ప్రోత్సహిస్తున్నామనీ, పారా ఒలంపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ సాధించిన జీవన్ జీ దీప్తికి రూ.ఒక కోటి నగదు, 500ల గజాల స్థలం ఇచ్చినట్టు గుర్తుచేశారు. గ్రుప్ 2 ఉద్యోగాన్ని త్వరలోనే ఇవ్వనున్నట్టు తెలిపారు. వికలాంగుల సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలియజేశారు.

వికలాంగుల కో-ఆపరెటివ్ కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ వికలాంగ క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అధునాతనమైన పరికరాల కోసం రూ.3 లక్షలు రూపాయలు కేటాయించేలా మేనేజ్ మెంట్ కమిటీలో తీర్మానం చేసినట్టు తెలిపారు. జీవన్ జీ దీప్తికి, రూ.ఒక కోటితో పాటు 500 ల గజాల ఇంటి స్థలం, గ్రూప్ 2 ఉద్యోగం కేటాయించి నందుకు సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్కకు, శాట్స్ చైర్మెన్ శివసేనారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఉమెన్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల్లో వారి వెయిటేజీ మార్కులను పరిగణనలోకి తీసుకోవద్దు

తెలంగాణ నర్సింగ్ సమితి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గతంలో 2017, 2022 నోటిఫికేషన్‌లో నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల కోసం వెయిటేజీ మార్కులను ఉపయోగించుకుని ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారి వెయిటేజీ మార్కులను 2024 నోటిఫికేషన్‌లో పరిగణనలోకి తీసుకోవద్దని తెలంగాణ నర్సింగ్ సమితి (టీఎన్ఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు టీఎన్ఎస్ అధ్యక్షులు ధనుంజయ్ కంపాటి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే ఇలాంటి వారు నర్సింగ్ ఆఫీసర్లుగా స్థిరపడ్డారని తెలిపారు. 2024 నోటిఫికేషన్ లో దాదాపు 1,500 నుంచి 2,000 మంది వరకు ప్రభుత్వోద్యోగులు నో ఆబ్జెక్షన్ లెటర్ తీసుకోకుండా, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ పోటీ పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ఇది వరకే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ విధానం ద్వారా వెయిటేజీ మార్కులు క్లెయిమ్ చేసుకుని వీరు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని చెప్పారు. మరోసారి వారి వెయిటేజీ మార్కులను పరిగణనలోకి తీసుకుంటే నిరుద్యోగ నర్సింగ్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి నో ఆబ్జెక్షన్ లెటర్ సమర్పించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మెన్, సెక్రెటరీని కోరారు.

నిర్మల్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించండి

సీఎస్‌కు డిప్యూటీ కలెక్టర్ల సంఘం వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిర్మల్ జిల్లా దిలవార్‌పూర్‌లో ఆర్డీఓ పట్ల ఆందోళనకారుల వ్యవహరించిన తీరుపై సమగ్ర విచారణ జరిపించాలని డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ నేతృత్వంలోని ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి వినతి పత్రం అందించింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ దిలవార్‌పూర్‌లో ఇథనాల్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ధర్నా చేస్తున్న గ్రామస్థులతో చర్చలు జరిపేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు వెళ్లిన స్థానిక



ఆర్డీఓ రత్నకల్యాణిని నిరసన కారులు కారులో నుంచి దిగకుండా దిగ్బంధం చేశారన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్డీఓ కారుపై దాడి చేసి ధ్వసం చేశారని పేర్కొన్నారు. ఐదారు గంటల పాటు కారులోనే ఉండటంతో అస్వస్థకు గురయ్యారన్నారని అన్నారు.

లగచర్ల ఘటన మరవకముందే నిర్మల్ ఘటన చోటు చేసుకోవడం ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తోందని అన్నారు. రెవెన్యూ ఉద్యోగులపై పథకం ప్రకారమే దాడులు జరుగు న్నాయనే అనుమానం కలుగుతోందని పేర్కొన్నారు. వరుస ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, సెక్రటరీ జనరల్ ఫూల్‌సింగ్ చౌహాన్, తదితరులు పాల్గొన్నారు.